





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — PEN POWER TELUGU DAILY — ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 218 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం సోమవారం 14 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 218 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM MON 14 APRIL 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## అనకాపల్లి బాణాసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు..

# ఎనిమిది మంది మృతి

- బాణసంచా ప్రమాదంలో ఎనిమిదికి పెరిగిన మృతుల సంఖ్య... రూ.15 లక్షల చొప్పున పరిహారం
- అనకాపల్లి జిల్లాలో విషాదం
- కైలాసపట్నంలోని బాణసంచా తయారీ కేంద్రంలో పేలుడు
- ఘటన స్థలాన్ని పరిశీలించిన హెూం మంత్రి అనిత





పెన్ పవర్ డెస్క్:బాణసంచా తయారీ కర్మాగారంలో పేలుడు ఘటన అనకాపల్లి జిల్లాలో విషాదాన్ని నింపింది. కోటవురట్ల మండలం కైలాసపట్నంలో ఇవాళ ఓ బాణసంచా తయారీ కేంద్రంలో భారీ విస్ఫోటనం జరిగింది. ఈ ఘటనలో మృతుల సంఖ్య ఎనిమిదికి పెరిగింది. ఈ ప్రమాదంలో మరికొందరికి తీవ్ర గాయాలు కాగా, వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. మృతులను... కైలాసపట్నంకు చెందిన అప్పికొండ తాతబాబు (50), సంగరాతి గోవింద్ (40), దేవర నిర్మల (38), పురం పాప (40), గుప్పిన వేణుబాబు (34)... భీమిలికి చెందిన హేమంత్ (20), రాజుపేటకు చెందిన దాడి రామలక్ష్మి (35), చౌడువాడకు చెందిన సేనాపతి బాబూరావు (55)గా గుర్తించారు. ప్రమాద సమయంలో బాణసంచా తయారీ కేంద్రంలో 15 మంది కార్మికులు ఉన్నారు. జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ విచారణకు ఆదేశించారు.కాగా, హెూం మంత్రి అనిత కైలాసపట్నం చేరుకుని ప్రమాద స్థలిని పరిశీలించారు. ప్రమాద ఘటనపై స్థానికులు, అధికారులతో ఆమె మాట్లాడారు. ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మృతుల కుటుంబాలకు మంత్రి అనిత రూ.15 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రమాదం జరిగిన వెంటనే అధికారులు సహాయక చర్యలు చేపట్టారని వెల్లడించారు. ఈ ప్రమాదంలో 8 మంది మృతి చెందారని, ఏడుగురికి గాయాలయ్యాయని తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించామని అనిత చెప్పారు. అగ్నిప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేవ్ ఆరా తీశారని వెల్లడించారు. ఈ ప్రమాద ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరుగుతుందని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## 2025 సీనియర్ ఇంటర్ ఫలితాల్లో

# ఆదిత్య విజయకేతనం

### నల్లమిల్లి సవితకు రాష్ట్ర స్థాయి ప్రథమ స్థానం






**మండపేట, పెన్ పవర్ ఏప్రిల్ 13:** 2025 సంవత్సరానికి సంబంధించిన సీనియర్ ఇంటర్మీడియట్ ఫలితాల్లో మండపేట ఆదిత్య జూనియర్ కాలేజీకి చెందిన విద్యార్థిని నల్లమిల్లి సవిత అసాధారణ విజయం సాధించింది. ఎం.పి.సి. గ్రూపులో గరిష్ఠమైన 1000 మార్కులకు గాను 992 మార్కులు సాధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో ఫస్ట్ ర్యాంక్ ను పొందింది. ఈ సందర్భంగా ఆదిత్య జూనియర్ కాలేజీ డైరెక్టర్ చిర్ల జె. సుబ్బిరెడ్డి ఈ విషయాన్ని ప్రకటిస్తూ, నల్లమిల్లి సవిత కృషిని ప్రశంసించారు. ఆమె సాధించిన ఈ అత్యున్నత విజయానికి కారణమైన తల్లిదండ్రులను, కష్టపడి బోధన చేసిన అధ్యాపక బృందాన్ని ఆయన అభినందించారు. విద్యార్థినికి నిత్యం చేయూతనందించిన విశాఖపట్నం నివాసి, రామవరం వాస్తవ్యుడు చింతా వెంకట రెడ్డి సహకారం అమూల్యమని పేర్కొన్నారు. ఆదిత్య విద్యాసంస్థల ఛైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి , సెక్రటరీ కృష్ణదీపక్ రెడ్డి సవితను, ఆమె తల్లిదండ్రులను, మెంటార్లను ప్రత్యేకంగా అభినందిస్తూ, ఈ విజయంతో ఆదిత్య విద్యాసంస్థల ప్రతిష్ఠ మరింత పెరిగిందని తెలిపారు. ఇటువంటి ఘనవిజయాలు విద్యార్థుల కృషికి, ఉపాధ్యాయుల మార్గదర్శనానికి నిదర్శనమని, రాబోయే విద్యార్థులకు ఇది ప్రేరణగా నిలుస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## తజకిస్థాన్, మయన్మార్ లలో

# భూకంపం



పెన్ పవర్ డెస్క్:తజికిస్థాన్‌లో ఆదివారం ఉదయం భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 6.4 పాయింట్లుగా నమోదైంది. ఆదివారం ఉదయం 9.54 గంటల ప్రాంతంలో భూమి

వివరాలు 2లో..

## కుమార్తెను నరబలి ఇచ్చిన తల్లికి మరణశిక్ష ....

# సూర్యాపేట కోర్టు సంచలన తీర్పు

- 2021లో దారుణ ఘటన
- సర్పదోషం పోగొట్టుకునేందుకు కన్నబిడ్డనే బలి
- గతంలో భర్తపై తూకం రాయితో దాడి
- అరుదైన కేసుగా భావించి మరణశిక్ష విధించిన న్యాయస్థానం

వివరాలు 2లో..





## ఎడిటర్ వ్యూ

### అంతా ఆయనే చేశాడు.. ధర్మరాజు కాదు..
# ఆయన దృతరాష్ట్రుడు

తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాలు ఎప్పుడూ హీట్ గానే కొనసాగుతుంటాయి. కూల్ గా సరదాగా సాగితేనే ఆశ్చర్యపోవాలి. తప్పించి నేతల మధ్య ఆరోపణలు రావడం ఎప్పుడూ మామూలే. కాంగ్రెస్ కూడా వీటిని పెద్దగా పట్టించుకోదు. తాజాగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఈ కోవలోకి చెందినవే. మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని, తనకు మంత్రి పదవి వస్తుందని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గట్టిగా నమ్మారు. అంతేకాదు ఒక అడుగు ముందుకేసి తనకు హోంశాఖ అంటే ఇష్టమని కూడా ఆయన మీడియాతో అన్నారంటే కోమటిరెడ్డి ఎంత కాన్ఫడెన్స్ గా ఉన్నారో అర్థం చేసుకోవచ్చు. అయితే ఏప్రిల్ 3వ తేదీన మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని భావించినా అది జరగలేదు.

**మంత్రివర్గ విస్తరణ జరగకపోవడానికి...**

అయితే మంత్రి వర్గ విస్తరణ జరగకపోవడానికి, తనకు మంత్రి పదవి రాకపోవడానికి కారణం జానారెడ్డి అంటూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బాంబు పేల్చారు. జానారెడ్డి, కోమటిరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి కుటుంబాలు మొత్తం మూడు గ్రూపులుగా నల్లగొండ జిల్లా కాంగ్రెస్ ను శాసిస్తున్నాయి.ముగ్గురు సీనియర్ నేతలు, ముగ్గురు కాంగ్రెస్ లో కీలక నేతలు కావడంతో అధికారంలోకి వస్తే ఈ జిల్లా నుంచి ముగ్గురు మంత్రి వర్గంలోకి రావడం గ్యారంటీ. అయితే ఈసారి జానారెడ్డి ఎన్నికలకు దూరంగా ఉండటంతో ఆయన కుమారుడు పోటీ చేసి విజయం సాధించారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇప్పటికే కేబినెట్ లో ఉన్నారు. అయితే మూడో మంత్రి పదవి అదే జిల్లాకు చెందిన, ఒకే సామాజికవర్గానికి చెందిన నేతకు ఇవ్వడంపై అనేక విమర్శలు తలెత్తాయి.

**ఎన్నికలకు ముందు...**

గత ఎన్నికలకు ముందు తాను కాంగ్రెస్ లోకి రావడానికి పార్టీ అధికారంలోకి వస్తే మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చారని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చెబుతున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలో ఉన్న సోదరుడు వెంకటరెడ్డికి మంత్రి పదవి ఇచ్చినా తన పదవికి ఢోకా ఉండదని ఆయన ధీమాగా ఉన్నారు. కానీ జానారెడ్డి రాసిన లేఖతో తనకు మంత్రి పదవి పెండింగ్ లో పడిపోయిందని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభిప్రాయపడుతున్నారు. అదే విషయాన్ని మీడియాకు బహిరంగంగానే చెప్పారు. నిజానికి జానారెడ్డి అధినాయకత్వానికి లేఖ రాశారు. కానీ అందులో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా నేతలకు మంత్రి వర్గ విస్తరణలో చోటు కల్పించాలని మాత్రమే రాశారు.

**మంత్రి పదవి రాకుండా...**

కానీ తనకు మంత్రి పదవి రాకుండా అడ్డుకునేందుకే జానారెడ్డి ఈ లేఖను రాశారంటూ జానారెడ్డిపై ఫైర్ అయ్యారు. అధినాయకత్వం తనకు మంత్రి పదవి ఇవ్వాలని భావించినా కొందరికి చెమటలు పడుతున్నాయని, ధర్మరాజుగా ఉండాల్సిన జానారెడ్డి దృతరాష్ట్రుడిగా వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డారు. తనకు మంత్రి పదవి రాకుండా అడ్డుపడింది జానారెడ్డి అంటూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి షాకింగ్ కామెంట్స్ చేశారు. పదవిని అడుక్కునే పరిస్థితుల్లో తాను లేనని, తననుచూసి అందరూ ఎందుకు భయపడుతున్నారో అర్థం కావడం లేదని, అన్నదమ్ములకు మంత్రిపదవి ఇస్తే తప్పేంటని ఆయన ప్రశ్నిస్తున్నారు. దీంతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇకరాదని తేలిపోయినట్లేనని కాంగ్రెస్ నేతలే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## కుమార్తెను నరబలి ఇచ్చిన తల్లికి మరణశిక్ష ....
# సూర్యాపేట కోర్టు సంచలన తీర్పు

- మొదటి పేజీ తరువాయి

పెన్ పవర్ డెస్క్:సూర్యాపేట కోర్టు సంచలన తీర్పును వెలువరించింది. 2021లో తన సొంత బిడ్డను నరబలి ఇచ్చిన బి. భారతి అనే మహిళకు మరణ శిక్ష విధిస్తూ తీర్పు చెప్పింది. భారతి తనకున్న 'సర్ప దోషం' తొలగిపోవాలనే దురుద్దేశంతో ఈ దారుణానికి ఒడిగట్టింది. భర్తపై తూకం రాయితో దాడి చేసిన కేసులో ఆమె గతంలోనే జైలు శిక్ష అనుభవించింది. ఈ నేరం కూడా ఆమెకు మరణ శిక్ష పడటానికి ఒక కారణంగా మారింది.మోతే మండలం మేకలపాటి తండాలో 2021 ఏప్రిల్ 15న ఈ దారుణం జరిగింది. భారతి ఇంట్లో ప్రత్యేక పూజలు చేస్తూ, ఏడు నెలల పసికందు గొంతు కోసి, నాలుకను కూడా కోసింది. ఆ సమయంలో ఆమె భర్త కృష్ణ, అనారోగ్యంతో మంచానపడిన మామ మాత్రమే ఇంట్లో ఉన్నారు. బిడ్డ ఏడుపు విని మామ లేచి చూడగా, రక్తపు మరకలతో భారతి బయటకు వస్తూ కనిపించింది. దేవుళ్ళకు బలి ఇచ్చి సర్పదోషం పోగొట్టుకున్నానని భారతి చెప్పింది.వెంటనే ఈ విషయాన్ని ఆయన తన కుమారుడు కృష్ణకు చెప్పారు. దాంతో కృష్ణ బంధువులకు, ఇరుగుపొరుగు వారికి విషయం చెప్పడంతో వారు చిన్నారిని ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే పాప మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మోతే పోలీసులు భారతిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో పోలీసులు 10 మంది సాక్షులను విచారించారు. భారతికి సర్పదోషం ఉందని, దాని నివారణ కోసమే ఈ దారుణానికి ఒడిగట్టిందని కృష్ణ తెలిపాడు. అంతేకాకుండా, 2023లో కృష్ణ నిద్రిస్తుండగా భారతి తూకం రాయితో తలపై దాడి చేసింది. ఈ దాడిలో కృష్ణ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ కేసులో భారతికి ఏడాది జైలు శిక్ష పడింది. పాఠశాలలో భారతి, కృష్ణ క్లాస్‌మేట్స్. ఆర్థిక పరిస్థితులు సరిగా లేకపోవడంతో మొదట ఆమెకు వేరే వ్యక్తితో వివాహం జరిగింది. ఆ తర్వాత మనస్పర్థల కారణంగా విడాకులు తీసుకున్నారు. 2019లో కృష్ణ, భారతి వివాహం చేసుకున్నారు. పెళ్లికి ముందు భారతి మానసిక సమస్యలతో బాధపడేదని, ఖమ్మంలో మానసిక వైద్యులను కూడా సంప్రదించామని కృష్ణ తెలిపాడు. ప్రస్తుతం భారతి చంచల్‌గూడ మహిళా జైలులో ఉంది. అన్ని సాక్ష్యాలను పరిశీలించిన తర్వాత కోర్టు ఈ కేసును 'అరుదైన కేసు'గా పరిగణించి భారతికి మరణ శిక్ష విధించింది.

## అమెరికా కొత్త నిబంధన...
## లేకపోతే దేశం విడిచి వెళ్లిపోవాల్సిందే!

- మొదటి పేజీ తరువాయి

మించి అమెరికాలో నివసిస్తున్న ప్రతి ఒక్కరూ ఫెడరల్ గవర్నమెంట్ వద్ద తమ పూర్తి వివరాలు నమోదు చేసుకోవాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసింది.
ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై నేరారోపణలు మోపి, జరిమానా విధించడంతో పాటు జైలు శిక్ష కూడా విధించే అవకాశం ఉందని అమెరికా హోం శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఎటువంటి సమస్యలు లేకుండా ఉండాలంటే, వెంటనే అమెరికాను విడిచి వెళ్ళడమే ఉత్తమ మార్గమని సూచించింది.
అమెరికాను వీడటానికి ఇదే సరైన సమయమని, సామాను సర్దుకుని స్వదేశానికి విమానం ఎక్కాలని హోం శాఖ సూచించింది. ఎటువంటి నేర చరిత్ర లేనివారు, ఇక్కడ సంపాదించుకున్న డబ్బుతో నిశ్చింతగా వెళ్లిపోవచ్చని తెలిపింది. ఒకవేళ ఎవరికైనా విమాన టికెట్ కొనుగోలు చేసే స్థోమత లేకపోతే, అమెరికా ప్రభుత్వం రాయితీ కూడా ఇస్తుందని పేర్కొంది. నిబంధనలు పాటించని వారిని వెంటనే దేశం నుంచి బహిష్కరిస్తామని హెచ్చరించింది. అంతేకాకుండా, బహిష్కరణ ఆదేశాలు అందుకున్న వారు ఒక్క రోజు ఎక్కువ సమయం ఉన్నా రోజుకు 998 డాలర్లు జరిమానా చెల్లించాల్సి ఉంటుందని, సొంతంగా వెళ్ళిపోకపోతే 1,000 నుండి 5,000 డాలర్ల వరకు జరిమానా విధిస్తామని తెలిపింది. భవిష్యత్తులో వారు చట్టపరమైన మార్గాల ద్వారా కూడా అమెరికాలో మళ్లీ ప్రవేశించే అవకాశం కోల్పోతారని హెచ్చరించింది.ఈ నిబంధనలు ప్రధానంగా హెచ్1బీ మరియు విద్యార్థి వీసాలపై ఉండేవారికి వర్తించనప్పటికీ, సరైన అనుమతులు లేకుండా అమెరికాలో నివసిస్తున్న వారిపై మాత్రం కచ్చితంగా ప్రభావం చూపుతాయని తెలుస్తోంది. ఒకవేళ హెచ్1బీ వీసాపై వచ్చి ఉద్యోగం కోల్పోయిన వారు నిర్ణీత గడువు దాటి ఇక్కడ ఉంటే వారిపై చర్యలు తప్పవని అధికారులు స్పష్టం చేశారు. విద్యార్థులు మరియు హెచ్1బీ వీసాదారులు అమెరికా చట్టాలు సూచించిన అన్ని నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు.

## ఇది మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కల...

పెన్ పవర్ డెస్క్:మంగళగిరి సమీపంలోని చినకాకాని వద్ద వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు శంకుస్థాపన చేశారు. కూటమి నేతలతో కలిసి భూమిపూజ నిర్వహించిన అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం, కల్చరల్, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ కూడా పాల్గొన్నారు. దీనిపై నారా లోకేశ్ సోషల్ మీడియాలో స్పందించారు. "మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కల వంద పడకల ఆసుపత్రి. ఏడాదిలోగా ఆ కలను నెరవేరుస్తామని చెప్పాను. ఇప్పుడు మాట నిలుపుకుంటున్నాను. ఇవాళ 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి భూమి పూజలో పాల్గొన్నాను. 1984లో స్వర్గీయ అన్న ఎన్టీఆర్ గారు వైవీసీ క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటుచేసిన శిలాఫలకం వద్ద సెల్ఫీ దిగాను. మంగళగిరి పట్టణంలో 40 ఏళ్ల క్రితం 30 పడకల ఆసుపత్రికి అన్న ఎన్టీఆర్ గారు శంకుస్థాపన చేశారు. 40 ఏళ్ల తర్వాత 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి నేను శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉంది" అని పేర్కొన్నారు.

## ఏపీలో పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీలు

- మొదటి పేజీ తరువాయి

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్‌గా ముత్యాలరాజును నియమించారు. రైతు బజార్ల సీఈవోగా కె.మాధవీలతను, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ సొసైటీ కార్యదర్శిగా గౌతమిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయుష్ డైరెక్టర్‌గా దినేష్ కుమార్, వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్‌గా నీలకంఠారెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## జనగామ జిల్లాలో వర్ష బీభత్సం.. ఈదురు గాలులు.. భారీ వడగండ్ల వాన

- మొదటి పేజీ తరువాయి

సిత్యా తండాలో రాళ్ళ వర్షం కురిసింది. కుమ్రంబీమ్ జిల్లా కాగజ్‌నగర్?లో కూడా వడగండ్ల వాన కురిసింది. భారీ వర్షం కురవడంతో రోడ్లు జలమయం కావడం గమనార్హం. అకాల వర్షాలతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వరి, కూరగాయలపై ప్రభావం చూపుతుందని రైతులు కలవరపడుతున్నారు.వాతావరణ శాఖ పలు జిల్లాలకు వర్ష సూచన చేసింది. బంగాళాఖాతంలో ద్రోణి కొనసాగుతున్న కారణంగా క్యూమిలో నింబస్ మేఘాల వల్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని పేర్కొంది.ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం జిల్లాల్లో ఈరోజు అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. రేపు(ఏప్రిల్ 14, 2025) ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వర్షాల గురించి అప్డేట్ ఇచ్చింది.

## ఉక్రెయిన్, రష్యా యుద్ధం..సుమీ నగరంపై మిస్సైల్ దాడి.. 21మంది మృతి

- మొదటి పేజీ తరువాయి

కార్యాలయం ప్రకటించింది. ఆదివారం ఉదయం 10:15 గంటలకు పామ్ సండే జరుపుకోవడానికి గుమికూడిన ప్రజలపై రెండు బాలిస్టిక్ క్షిపణులు సుమీ నగరం మధ్యలోకి దూసుకెళ్లాయని అధికారులు తెలిపారు. సంఘటన స్థలం నుండి అధికారిక ఛానెల్‌లలో షేర్ చేయబడిన వీడియోలు నగరం మధ్య ప్రాంతాలలో శిథిలాలు ,పొగ మధ్య మృతదేహాలు పడి ఉన్నట్లు చూపించాయి.
శనివారం తెల్లవారుజామున ఉక్రెయిన్‌లోని కైవ్‌లోని ఇండియాకు చెందిన ఫార్మాస్యూటికల్ కంపెనీ గిడ్డంగిపై రష్యా క్షిపణి దాడులు జరిగిన విషయం తెలిసిందే. భారత్ లోని ఆ దేశ రాయబార కార్యాలయం ధృవీకరించింది. భారత్ తో ప్రత్యేక స్నేహం అంటూనే రష్యా ఉక్రెయిన్‌లోని భారతీయ వ్యాపారాలను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకుంటుందని ఆరోపించింది.
ధ్వంసమైన గోడౌన్ ఉక్రెయిన్‌లోని అతిపెద్ద ఫార్మా కంపెనీలలో ఒకటైన కుసుమ్ అనే ఫార్మాస్యూటికల్ కంపెనీకి చెందినది.కుసుమ్ హెల్త్‌కేర్ మానవతా ప్రయోజనాల కోసం ఉపయోగించే అవసరమైన వైద్య సామాగ్రిని నిల్వ చేసింది. ఈ కంపెనీ భారతీయ వ్యాపారవేత్త రాజీవ్ గుప్తా యాజమాన్యంలో ఉంది.

## కేటీఆర్ పై మంత్రి పొన్నం సంచలన వ్యాఖ్యలు

- మొదటి పేజీ తరువాయి

మాట్లాడేది ఆయనకే అర్థం కావడం లేదని అన్నారు. రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వస్తామని కేటీఆర్ కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి బీజేపీ ఎంపీ వెనకుండి ప్రభుత్వాన్ని నడిపిస్తున్నాడన్న కేటీఆర్ ఆరోపణలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆ ఎంపీ పేరు చెప్పే దమ్ము, ధైర్యం లేదా అని కేటీఆర్ ను ప్రశ్నించారు. బీజేపీ నేతలు అవివేకంతో ఇష్టారీతిన మాట్లాడుతున్నారని మంత్రి పొన్నం విమర్శించారు. సీఎం మార్పుపై ప్రకటనలు చేస్తూ వారి అవివేకాన్ని బయటపెట్టుకుంటున్నారని అన్నారు. ఒకవేళ సీఎంను మార్చాలని అధిష్టానం నిర్ణయం తీసుకుంటే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ ఎప్పుడో ప్రకటన చేసేవారని మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు.

## అమెరికా సందర్శన హక్కు కాదు, ఒక అవకాశం మాత్రమే

- మొదటి పేజీ తరువాయి

నుంచి మినహాయింపు ఉండదని రూబియో తేల్చి చెప్పారు.
అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రభుత్వం అనుసరిస్తున్న కఠిన విధానాలను రూబియో సమర్థించారు. అమెరికా జాతీయ భద్రత, వలస విధానాల విషయంలో రాజీపడేది లేదని ఆయన కుండబద్దలు కొట్టారు. ఇటీవల అమెరికాలోని కొన్ని కళాశాలల్లో అంతర్జాతీయ విద్యార్థులు చేసిన ఆందోళనలను ప్రస్తావించారు. కొలంబియా యూనివర్సిటీ విద్యార్థి మహమూద్ ఖలీల్ ఉదంతాన్ని ఆయన ఉదాహరణగా పేర్కొన్నారు. ఇజ్రాయెల్ వ్యతిరేక నిరసనల్లో పాల్గొన్నందుకు ఖలీల్‌ను దేశం నుంచి పంపించేందుకు అధికారులు సిద్ధమయ్యారు. అమెరికా చట్టాలను, విలువలను గౌరవించే వారికే ఇక్కడకు వచ్చే అవకాశం ఉంటుందని రూబియో స్పష్టం చేశారు.వీసా నిబంధనలను అతిక్రమించినా, నేరాలకు పాల్పడినా, హమాస్ లేదా హిజ్బుల్లా వంటి ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఉన్నా వీసాలను రద్దు చేసి, వారిని దేశం నుంచి బహిష్కరించే అవకాశం ఉందని రూబియో హెచ్చరించారు. వీసా పొందిన తర్వాత కూడా నిఘా ఉంటుందని, పరిస్థితులు మారితే చర్యలు తప్పవని తేల్చి చెప్పారు. చట్టవిరుద్ధంగా పనిచేయడం, ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం వంటి చర్యలను అమెరికా ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తుందని రూబియో తెలిపారు.అమెరికాలో 30 రోజులకు మించి ఉండే విదేశీయులందరూ తప్పనిసరిగా తమ పేర్లను నమోదు చేసుకోవాలనే నిబంధనను కూడా ట్రంప్ ప్రభుత్వం తీసుకువచ్చింది. ఈ విధానాల వల్ల ప్రభుత్వ పర్యవేక్షణ ఎక్కువ అవుతుందని విమర్శకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
అయితే, ప్రజల భద్రత, జాతీయ భద్రత కోసమే ఈ చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వం చెబుతోంది. అమెరికా సమాజానికి ఉపయోగపడే వ్యక్తులకే వీసా వ్యవస్థ ఉద్దేశించబడిందని, దేశాన్ని నాశనం చేయాలనుకునే వారిపై కఠిన చర్యలు తప్పవని రూబియో హెచ్చరించారు.

## తజకిస్థాన్, మయన్మార్ లలో భూకంపం

- మొదటి పేజీ తరువాయి

కంపించడంతో జనం భయాందోళనకు గురయ్యారు. ఇళ్లల్లో నుంచి బయటకు పరుగులు తీశారు. భూకంప కేంద్రాన్ని 10 కిలోమీటర్ల లోతులో ఉన్నట్లు గుర్తించినట్లు అధికారులు తెలిపారు. కాగా, మయన్మార్‌లో నేడు మరోసారి భూకంపం సంభవించింది. ఇక్కడి మీక్తిలియా ప్రాంతంలో 5.5 తీవ్రతతో భూ ప్రకంపనలు వచ్చాయని అధికారులు తెలిపారు.

## కష్టకాలంలో సహకరించిన ప్రధాని మోదీకి, పీఎంవోకు కృతజ్ఞతలు

- మొదటి పేజీ తరువాయి

కార్యాలయం సమన్వయంతో అందించిన సహాయం కష్ట సమయంలో ఎంతో భరోసానిచ్చిందని పేర్కొన్నారు.ఉత్తరాంధ్ర గిరిజన ప్రాంతంలో 'అడవి తల్లి బాట' కార్యక్రమంలో పాల్గొని, ఎన్డీయే ప్రభుత్వం తీసుకువచ్చిన అభివృద్ధి పథకాలను ప్రారంభిస్తుండగా ఈ బాధాకరమైన వార్త తనకు అందిందని పవన్ కల్యాణ్ తెలిపారు. తన కుమారుడికి, ప్రమాదంలో చిక్కుకున్న ఇతర పిల్లలకు సకాలంలో సహాయం అందించడం ద్వారా తన కుటుంబానికి ఎంతో ధైర్యం, ఉపశమనం లభించిందని అన్నారు.
"ప్రత్యేకంగా బలహీన గిరిజన సమూహాల జీవితాలను మెరుగుపరచడానికి మీకున్న దార్శనిక నిబద్ధతకు అడవి తల్లి బాట నిదర్శనం. ఈ వర్గాల అవసరాలను పరిష్కరించడానికి మీరు తీసుకున్న అనేక చర్యలలో ఇది ఒకటి. వారి జీవితాలను మార్చేందుకు మీరు చేస్తున్న విస్తృత ప్రయత్నాలలో ఇది కీలకమైన భాగం. పీఎం జన్ మన్, పీఎం జీవస్ వై, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ సహాయంతో, ఈ కార్యక్రమం ద్వారా దాదాపు 1,069 కిలోమీటర్ల మేర రోడ్లను రూ.1,005 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్నారు. ఇది 601 బలహీన గిరిజన సమూహాల ఆవాసాల్లో కనెక్టివిటీ సమస్యలను పరిష్కరిస్తుంది. ఈ ప్రాజెక్ట్ గిరిజన ప్రాంతాల్లో రవాణాను మెరుగుపరుస్తుంది, పర్యాటకానికి మద్దతు ఇస్తుంది, సకాలంలో వైద్య సహాయం అందిస్తుంది, ముఖ్యంగా ఈ ప్రాంత ప్రజలు ఎప్పటినుంచో ఎదుర్కొంటున్న 'డోలీ' కష్టాలకు ముగింపు పలుకుతుంది" అని ప్రధాని మోదీని కొనియాడారు. ఈ క్లిష్ట సమయంలో తన కుటుంబానికి ఎంతో ధైర్యాన్ని ఇచ్చినందుకు మరోసారి కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు.

## తండ్రీ కొడుకులను, పవన్ కళ్యాణ్ ను నమ్ముకుంటే పోలీసులకు ఇదే గతి పడుతుంది

- మొదటి పేజీ తరువాయి

ఆయన మాట్లాడుతూ... తండ్రీ కొడుకులను, పవన్ కళ్యాణ్ ను నమ్ముకుంటే పోలీసులకు ఏ గతి పడుతుందో కళ్లెదుటే కనిపిస్తోందని అన్నారు. హుందాతనం మరచి రెడ్ బుక్ రచయిత లోకేశ్ ను చూసుకుని, అడ్రస్ లేని పవన్ కళ్యాణ్ ను చూసుకుని రెచ్చిపోతే తిప్పలు తప్పవని పోలీసులను హెచ్చరించారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో అధికారులను వాడుకుని వదిలేయడం సాధారణమని, ఈ విషయాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎస్సైలు, సీఐలు గమనించాలని సూచించారు. చంద్రబాబు ఎవరినైనా ఎర వేస్తారని, బలి చేస్తారని పేర్ని నాని తీవ్రంగా విమర్శించారు. అధికారి, బంధువు, పోలీసు, కార్యకర్త ఎవరైనా చంద్రబాబుకు ఒకటేనని అన్నారు. కేవలం కార్యకర్తలను మెప్పించడానికి 11 మంది పోలీసులకు శిక్ష విధించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. రెడ్ బుక్ చూసో, లోకేశ్ మాటలు వినో, చంద్రబాబు ఆదేశాలనో పాటించి కొందరు పోలీసులు అతిగా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. దొంగ కేసులు పెట్టడం, కొట్టడం, తిట్టడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని, కాబట్టి అప్రమత్తంగా ఉండాలని అన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా

# క్షతగాత్రులకు ప్రభుత్వ ఖర్చులతో వైద్యం

- బాణాసంచా తయారీ కేంద్రం పేలుడు ఘటనలో
- మృతుల కుటుంబాలకు 15 లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియా
- రాష్ట్ర హెూం శాఖ విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం,ఏప్రిల్ 13 :** కోటవురట్ల మండలం కైలాసపట్నం గ్రామంలో బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన ప్రమా ద సంఘటనలో మరణించిన మృతుల కుటుం బాలకు ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం 15 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం జరిగిందని, క్షతగాత్రులను మెరుగైన వైద్య నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి కి మరి యు విశాఖపట్నం కె. జి. హెచ్. తరలించడం జరిగిందని వారి పూర్తి వైద్య ఖర్చులను ప్రభు త్వం భరిస్తుందని హెూం శాఖ మంత్రి వంగలపూ డి అనిత తెలిపారు.ఆదివారం మధ్యాహ్నం జరిగిన ప్రమాద సంఘటన ప్రదేశాన్ని హెూం మంత్రి వంగలపూడి అనిత, పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, జా యింట్ కలెక్టర్ ఎమ్. జాహ్నవి, సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ తుహిన్ సిన్హా సందర్శించారు.

సంఘటన జరిగిన సమాచారం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ప్రమాద స్థలానికి చేరుకొని పేలుడుకు కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కోటవురట్ల ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని చికిత్స పొందు తున్న క్షతగాత్రులను,వెంటనే విశాఖపట్నం కెజి హెచ్, నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి కి తరలిం చుటకు ఏర్పాట్లు చేసి, సహాయక చర్యలను పర్యవేక్షించారు. క్షతగాత్రుల బంధువులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు.హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత సంఘటన ప్రదేశాన్ని సందర్శించిన అనంతరం విలేకరులతో మాట్లా డుతూ ఈ సంఘటన చాలా దురదృష్టకరమని, దుర్ఘటనలో 8 మంది చనిపోయారని, 8 మంది గాయపడ్డారని తెలిపారు. మరణించిన మృతు ల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజే స్తున్నట్లు తెలిపారు. దురదృష్టకర సంఘటన పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారని, సహా యక చర్యలపై ఆరా తీశారని, మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారన్నారు. ముఖ్యమం త్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల ప్రకారం మృతుల కుటుంబాలకు 15 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం జరిగిం దన్నారు. అదేవిధంగా ఈ సంఘటనలో గాయపడిన వారిలో ఆరుగురిని మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం విశాఖపట్నం కెజిహెచ్ కు, ఇద్దరిని నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని, వారికి కావలసిన పూర్తి వైద్య సహాయాన్ని ప్రభుత్వం అందిస్తుం దని తెలిపారు. ప్రాథమిక సమాచార%శీ% ప్రకారం బాణసంచా తయారీ కేంద్రానికి అనుమతులు ఉన్నాయని, 2026 వరకు లైసెన్స్ పొందినట్లు తెలిపారు. ప్రమాదం జరిగిన సమయంలో కర్మాగారంలో 16 మంది పని చేస్తున్నారని, వారిలో 8 మంది చనిపోయారని, 8 మంది గాయపడ్డా రన్నారు. ప్రాథమిక సమాచార ప్రకారం మందుగుండు తయారీ సమయంలోనే ఒత్తిడి గురై పేలుడు సంభవించినట్లు తెలియజేశారని, ప్రమాద సంఘటనపై పూర్తి విచారణకు ఆదేశిం చామని క్లూస్ టీం, ఫోరెన్సిక్ నిపుణులు ఆధా రాలు సేకరిస్తున్నారని, విచారణ అనంతరం పే లుడు జరుగుటకు గల కారణాలు తెలుస్తాయన్నారు. నర్సీపట్నం ఆర్డిఓ వివి రమణ, కోటవు రట్ల తహసిల్దార్ తిరుమల బాబు, జిల్లా అగ్ని మాపక అధికారి కె.వి రమణ సంఘటన స్థలం లో సహాయక చర్యలు చేపట్టారు.

# డా. బీఆర్ అంబేద్కర్ కి నిజమైన వారసుడు- ప్రధాని మోదీయే

## మాజీ ఎంపి జీవీఎల్ నరసింహారావు





గాజువాక :పెన్ పవర్ ,ఏప్రిల్ 13
పారిశ్రామిక ప్రాంతం గాజువాక తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పార్క్ లో స్వచ్ఛతా కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా బిజేపి మాజీ ఎంపి జీవీఎల్ నరసింహారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఏప్రిల్ 14న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకుని ఏప్రిల్ 13 సాయంత్రం దేశ వ్యాప్తంగా ఆయన విగ్రహాలను శుభ్రపరిచి ,ముగ్గులు వేసి,దీపాలు వెలిగించాలని పిలుపునిచ్చారని తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కి నిజమైన వారసుడు ప్రధాని మోదీ అని అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా పని చేస్తున్న ఏకైక ప్రధాని నరేంద్ర మోదీ అని కొనియాడారు. గాజువాక నియోజకవర్గం కన్వీనర్ డా . కరణంరెడ్డి నరసింగరావు అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్.సి ఎస్.టి సంఘం గాజువాక అధ్యక్షుడు కొల్లి దేముడు ,సిరసపల్లి నూకరాజు,నాయకులు బాటా శ్రీనివాస్,ములకలపల్లి ప్రకాష్,గూటూరు శంకరావు,బొండా యల్లాజీ రావు,నాగేశ్వరరావు,చేబ్రోలు అశోక్ ,రంగనాయకులు ,మహేష్,వెంకటరావు,నాగరాజు,బాబూరావు ,గోపిరవిశంకర్ ,కృష్ణంరాజు,గీతాసింగ్ ,బియంఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్మినేని శ్రీనివాసరావు , సోమశేఖర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్ ఎంప్లాయిస్ సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

**అల్లూరి సీతారామ జిల్లా పెట్రోల్ బంక్ ఎంప్లాయిస్ యూనియన్ (ఎ.ఐ.టి.యు.సి. అనుబంధం) ప్రదమ మహాసభ**

**యూనియన్ గౌరవ అధ్యక్షులు సత్యంజనేయ**




**పాడేరు, పెన్ పవర్ ఏప్రిల్ 13.**
అల్లూరి జిల్లా పాడేరు కేద్రంలో పెట్రోల్ బంక్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) ప్రధమ మహా సభ పాడేరులో ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ మహా సభకు యూనియన్ గౌరవ అధ్యక్షులు కామ్రేడ్ సత్యాంజనేయు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో జి.సి.సి ఐటీడీఏ పెట్రోల్ బంక్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారించాలని ఆయన డిమాండ్ చేశారు.జి.సి.సి ఐ.టి.డి.ఏ పెట్రోల్ బంక్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనం ఇంప్లిమెంటేషన్ చేయడం లేదని వేతనాలతో కూడిన నాలుగు రోజులు సెలవు దినాలు ఇవ్వడం లేదని,పనిచేస్తున్న ఎంప్లాయిలు ఎవరికి కూడా యాజమాన్యం నుండి గుర్తింపు కార్డులు మంజూరు చేయలేదని అన్నారు.జి.సి.సి పెట్రోల్ బంక్లలో పనిచేసిన సిబ్బందికి థర్డ్ పార్టీ అయినా శ్రీ మోదమాంబ మ్యాన్ పవర్ ఏజెన్సీ యాజమాన్యం కార్మికుల కష్టాన్ని దోచుకోవడం జరుగుతుందని అన్నారు.నేటి వరకు కూడా పి.ఎఫ్.ఖాతాలు తెరిపించకపోవడం వీరికి ఈ.ఎస్.ఐ కార్డులు మంజూరు చేయలేదని మండిపడ్డారు. తక్షణమే వీళ్ళకి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని పి.ఎఫ్.ఖాతాలు తెరిపించి నేటి వరకు వీళ్ళు పనిచేసినటువంటి జీతాలకు సంభందించిన తగిన పి.ఎఫ్ డబ్బులు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.మరిముఖ్యంగా వేతనాలుతో కూడిన సెలవు దినాలు యొక్క జీతాలను మోదమాంబ మ్యాన్ పవర్ ఏజెన్సీ,జి.సి.సి యాజమాన్యం కుమ్మక్కై కార్మికుల శ్రమను దోచుకోవడం జరిగిందని అన్నారు.నేటి వరకు కూడా నాలుగు రోజుల సెలవు దినాలు ఇవ్వకుండా జి.సి.సి పెట్రోల్ బంక్ నిర్వాహకులు ఉన్నారని విమర్శించారు. మాన్ పవర్ ఏజెన్సీని తొలగించి జి.సి.సి. ఉద్యోగులుగా పరిగణించాలని డిమాండ్ చేశారు.సేల్స్ ప్రకారం కాకుండా జీతాలు కేటాయించడం కాకుండా శ్రమకు తగిన వేతనంగా ఇవ్వాలని అన్నారు.అలానే ఏడాదికి రెండు జతలు యూనిఫామ్ ఇవ్వాలని అన్నారు.ఐటీడీఏ పెట్రోల్ బంక్ లలో పనిచేస్తున్న సిబ్బంది 12 గంటలపాటు విధులు నిర్వహిస్తున్నారని,అలా కాకుండా వారు కూడా 8 గంటల మాత్రమే విధులు నిర్వహించేలా చూడాలని డిమండ్ చేశారు.పే.స్కేల్ రూపంలో జీతాలు బ్యాంక్ ఖాతాలలోనే జమ చేయాలని అన్నారు.తదితర అంశాలపై త్వరలోనే లేబర్ కమిషనర్ ఉన్నత అధికారుల వద్దకు ఈ అంశాలపై ప్రస్తావించబోతున్నామని తెలిపారు.భవిష్యత్తు పోరాటాలకి రూపకల్పన ఈ మహా సభలో నిర్ణయించటం జరిగిందని అన్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లా పెట్రోల్ బంక్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసి అనుబంధం) వర్కింగ్ ప్రెసిడెంట్ అమర్, ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ జల్లి రాజబాబు,పాల్గొన్నారు.అంతంతరం నూతన కమిటీ ను ఎన్నుకోవటం జరిగిందని అన్నారు.యూనియన్ అధ్యక్షులు శివశంకర్,కార్యదర్శి సోమేశ్వరరావు,సహాయ కార్యదర్శులు మోహన్,రామ కిరీటి,ఉపాధ్యక్షులు గా మత్స్య రాజు, గంగులు,కోశాధికారిగా శ్రీకాంత్,లను 11 మంది కమిటీ సభ్యులతో
యూనియన్ నాయకులు ఎన్నుకోవటం జరిగింది తెలిపారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై కఠిన చర్యలు

- ఒక్క రోజునే 207 కేసులు నమోదు చేసిన పోలీసు అధికారులు
- పట్టుబడిన మందుబాబులకు జిల్లా ఎస్పీ
- ఆదేశాలతో కౌన్సిలింగు నిర్వహించిన పోలీసు అధికారులు
- జిల్లా ఎస్పీ ఆదేశాలతో స్పెషల్ డ్రైవ్లో డ్రోన్సను వినియోగించిన పోలీసు అధికారులు
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్




**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం మార్చి 13 :** జనవరి 1 నుండి ఇప్పటి వరకు 1814 డి.డి. కేసులు, 6,275 ఓ.డి. కేసులు నమోదు చేసా మన్న జిల్లా ఎస్పీ విజయనగరం జిల్లాలో బహి రంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ ఏప్రిల్ 13న మం దుబాబులను హెచ్చరించారు. బహిరంగ ప్రదేశా ల్లో మందుబాబులపై చట్ట ప్రకారం చర్యలు చేపట్టేందుకుగాను జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, న్యూసెన్సు చేస్తూ, ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్న వారిపై దాడులు చేయాలని, వారిపై కేసులు నమోదు చేయాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మార్చి 12న స్పష్టమైన ఆదేశాలు జారీ చేసారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా దాడులు నిర్వహించారు. ఇందులో భాగంగా లే-అవుట్లు, గ్రామ శివారు ప్రాంతాల్లోను, నగర శివారు ప్రాంతాల్లోను, బహిరంగంగా మద్యం సేవించిన వారిపై పోలీసు అధికారులు,సిబ్బం ది డ్రోన్స్ తో దాడులు నిర్వహించి, ప్రజలకు ఇబ్బం దులకు గురి చేస్తున్న 207మంది మందుబాబులపై కేసులు నమోదు చేసారు. వాహన తనిఖీలు చేపట్టిన పోలీసు అధికారులు, సిబ్బంది రహదారి భద్రత నిబంధనలను ఉల్లంఘించిన వాహనదారులకు ఈ-చలానాలను విధించారని జిల్లా ఎస్పీ తెలిపారు. అదే విధంగా మద్యం సేవించి, వాహనాలు నడిపిన వాహనదారులపై మరో 22 కేసులు నమోదు చేసారు. జనవరి 1 నుండి ఇప్పటి వరకు మద్యం సేవించి, వాహనాలు నడిపిన వారిపై 1814కేసులు, బహిరంగ ప్ర దేశాల్లో మద్యం సేవించిన వారిపై 6,275 కేసు లు నమోదు చేసామని జిల్లా ఎస్పీ తెలిపారు. మద్యం సేవించి, పట్టుబడిన మందుబాబులకు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించవద్దని, ప్ర జాశాంతికి భంగం కలిగించవద్దని సంబంధిత పోలీసు అధికారులు కౌన్సిలింగు నిర్వహిం చారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.

# బాణసంచా తయారీ కేంద్రంలో విషాదకర ప్రమాదం

- బాధితులకు తక్షణ మే సాయంగా 15 లక్షల చొప్పున అందించనున్నాం
- టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తీవ్ర దిగ్భ్రాంతి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 13 :**
విశాఖపట్నం జిల్లా కోటవురట్ల మండలంలోని కైలాస పట్టణంలో బాణసంచా తయారీ కేంద్రం లో జరిగిన విషాదకర ప్రమాదంపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తీవ్ర దిగ్భ్రాంతి

పాయకరావుపేట నియోజకవర్గం కోటవురట్ల మండలం కైలాస పట్టణంలో బాణసంచా తయా రీ కేంద్రంలో చోటుచేసుకున్న పేలుడు ఘటనలో ఎనిమిది మంది ప్రాణాలు కోల్పో వడం బాధాక రం మరియు అత్యంత దురదృష్టకరం అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు.ఈ ఘటనపై వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమం త్రి పవన్ కల్యాణ్, మంత్రివర్యులు నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన ప్రతి కుటుంబానికిరూ.15 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం, మాన వతా దృక్పథంతో ఈ నిర్ణయం తీసుకుందన్నా రు. గతంలో ఇటువంటి ఘటనల్లో రూ.5 లక్షల పరిహారం మాత్రమే ఇచ్చేవారు, ఇప్పుడు తక్షణ మే సాయంగా 15 లక్షల చొప్పున అందించను న్నామని తెలిపారు.ఘటన జరిగిన వెంటనే హెూం మంత్రి వంగలపూడి అనిత, పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్, ఇతర ఉన్నతాధికారు లు సంఘటనా ప్రాంతాన్ని పరిశీలించి, భద్రతాప రమైన అంశాలపై సమీక్ష నిర్వహించారని చెప్పారు.గాయపడిన ఆరుగురు బాధితులను విశాఖ కేజీహెచ్‌కి తరలించి అత్యుత్తమ వైద్యం అందించేందుకు వైద్య బృందాలు నిరంతరం శ్రమిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తున్నామని స్పష్టం చేశారు.ఈ తరహా ప్రమాదాలు పునరావృతం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన భద్రతా చర్యలపై సమీక్ష జరిపి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

## కురుపాం లో ఘనంగా మట్టల ఆదివారం



**కురుపాం , పెన్ పవర్, ఏప్రిల్ - 13,**స్థానిక గుడ్ సమారిటన్ లూథరన్ చర్చి పాస్టర్ రెవరెండ్ డి.రాజు ఆధ్వర్యంలో ఘనంగా మట్టల ఆదివారం సందర్భంగా సండే స్కూల్ పిల్లలు, యవ్వనస్తులు, స్త్రీలు, ఈత రేమ్మలు పట్టుకొని మెయిన్ రోడ్ ప్యాలస్ రోడ్, వైరీ చర్ల కాలనీ వరకు మట్టల ఆదివారం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ యేసుక్రీస్తు పాటలు పాడుతూ ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు డి. రాజరత్నం, డి ప్రదీప్,డి జాన్, కే సుందర్ సుదర్శన్, ఈశ్వరరావు మజ్జి బాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు కాపాడాలి

మండల పార్టీ అధ్యక్షులు రాజాన కొండ నాయుడు ఎంపీటీసీ గంజి సూర్యనారాయణ.



**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 13:**

ప్రభుత్వ భూముల్లో అక్రమ సర్వేరలను అడ్డుకోవాలని మండల పార్టీ అధ్యక్షులు రాజాన కొండ నాయుడు ఎంపీటీసీ గంజి సూర్యనారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం టీడీపీ నాయకులు, గ్రామ యువకులు ప్రభుత్వ భూములు సర్వే చేస్తుండగా అడ్డగించారు.ఈ సందర్భంగా గిరిజన మహిళలు మాట్లాడుతూ ఇప్పటికే తాసిల్దారు వారికి గ్రేవిలాన్స్ డే చోడవరం ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజుకు గుడ్డిప గ్రామం పేరాగుట్టపాలెం లో ప్రభుత్వ భూమి సర్వే నంబరు 44,45లో అక్రమంగా అక్రమ సర్వే చేసి రియల్ ఎస్టేట్ కొనుగోలు అమ్మకాలు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూములు కాపాడాల్సిన అధి కారులు నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. మండల కేంద్రంలో అనుమ తులు లేకుండా అక్రమ సర్వేలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని డి మాండ్ చేశారు. మండలంలోని అధికారుల అండదండలతోనే ప్రభుత్వ భూములు కబ్జా అవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ భూములు కబ్జాకు కారణమైన లైసెన్స్ సర్వే మోహన్, రియల్ ఎస్టేట్ యజమానులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎప్పటికొచ్చి ప్రభుత్వ భూముల ప్రభుత్వ హెచ్చరిక బోర్డులు పెట్టలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గుడ్డిప కూటమి నాయకులు యన్నంశెట్టి సత్తిబాబు,గల్లా నాని బాబు తదితరులు ఉన్నారు

## తలుపులమ్మని దర్శించుకున్న రాష్ట్ర హౌసింగ్ బోర్డు చైర్మెన్ తాతయ్య బాబు.



**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 13.** ఈరోజు తునిలో శ్రీశ్రీశ్రీ తలుపులమ్మ అమ్మవారినీ దర్శన నిమిత్తం విచ్చేసిన రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు గారు చోడవరం నియోజకవర్గ నాయకులకు అమ్మవారి ఆలయ ఈవో గారు మరియు అధికారులు ఆలయ మర్యాదలతో సాదర స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం తర్వాత వేదపండితులు వారికి వేదాశీర్వచనం చేసి అమ్మవారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో చోడవరం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దేవరపల్లి వెంకట అప్పారావు, గూనూరు అచ్యుతరావు, పప్పు శ్రీను, ఎలకా మల్లిబాబు, కొట్టాపు చిన్న, సకురు కోటేశ్వరరావు, ముక్కవిల్లి విస్సు గారు, సింహాద్రిపురం సత్తిబాబు తదితర నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న జీప్ డ్రైవర్



**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 13:**పాడేరు నుంచి చోడవరం వస్తూ శనివారం సాయంత్రం చోడవరం జీపులో రెండు లక్షల అరవై వేల రూపాయలు మర్చిపోయి వెళ్ళిపోయారు అది గుర్తించిన జీప్ డ్రైవర్ సత్తిబాబు తన వద్ద ఉంచి ఆ వ్యక్తికి ఈరోజు అందజేయడం జరిగింది తను నిజాయితీని చూసి పలువురు అభినందించారు

# చింతలపూడి పాత బస్టాండ్ పెట్రోల్ బంక్ ఎదురుగా గల మొహిద్దీన్ కుంట కు ఆక్రమణదారుల నుండి విముక్తి కలిగేనా



**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:13:** చింతలపూడి లో మంచినీటి చెరువుగా పేరుగాంచిన మొహిద్దీన్ కుంట పదహారు ఎకరాల విస్తీర్ణం లో అప్పటి గ్రామ పంచాయతీ వారి పర్యవేక్షణలో పూర్తి భద్రత తో ఇరువురు కాపలాదారులు రాత్రి పగలు పహరా కాసేవారు. కారణం ఏ విధమయిన ఆక్రమణలు కానీ అపరిశుభ్రతకు కానీ తావు లేకుండా ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం లో మంచి నీరు దొరికేటట్లు చర్యలు తీసుకొనేవారు. కానీ రాను రాను కాపలాదారులను తొలగించారు. చెరువు పై పంచాయతీ పర్యవేక్షణ కోల్పోవటం తో ఆక్రమణ దారులు దీనిపై కన్నువేసి లక్షల రూపాయల వ్యాపారానికి తెర తీశారు,భవనాలు నిర్మించి లక్షల రూపాయలకు అమ్ముకుంటున్నారని నగరంలో చర్చ జరుగుతుంది అంటే భూ దందా ఏ మేరకు జరుగుతుందో ఆలోచనకే అందని విషయం. తాజాగా చెరువును శుభ్రపరచి మంచి పార్కు ను ప్రజలకు అందించాలని యోచనతో కేంద్ర ప్రభుత్వ నిధులతో 35లక్షల వ్యయంతో అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు తెలుస్తుంది. అసలు చెరువు విస్తీర్ణం ప్రస్తుత విస్తీర్ణం సర్వే చేయాలని, ఆక్రమణ లు తొలగించి పూర్తి నిడివి గల విశాలమైన విస్తీర్ణం లో మంచి పార్కును ఏర్పాటు చేయాలని చింతలపూడి నగర ప్రజలు కోరుతున్నారు.ప్రభుత్వం ,ప్రభుత్వం చే నిర్ణయించబడిన కాంట్రాక్టర్లు అభివృద్ధి పని తూ తూ మంత్రంగా కాకుండా నిబద్ధతతో కూడిన క్వాలిటీ పార్కును అందించగలరని చింతలపూడి పట్టణ ప్రజల ఆకాంక్ష.

# శ్రీ వంశీకృష్ణ కాలేజ్ విజయభేరీ





**ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన ఘనత విద్యార్థినీ ,విద్యార్థులను అభినందించిన ఎస్వీకే చైర్మన్, సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్**

**విశాఖ దక్షిణం ,పెన్ పవర్, ఏప్రిల్ 13 :**ఇంటర్ పరీక్షా ఫలితాలు మద్దిలపాలెం వద్ద ఉన్న శ్రీ వంశీకృష్ణ (ఎస్వీకే )కాలేజ్ విజయభేరి మోగించింది.ఉత్తరాంధ్రలో అత్యధిక మార్కులు సాధించి విజయకేతనం ఎగరవేశారు .ఇంటర్ సెకండియర్ ఫలితాలు లో శివ శృతికి 975 మార్కులు, రాంచరణ్ కు 954 మార్కులు, కార్తీక్ తేజ కు 953 మార్కులు, త్రిశాలి కి 949 మార్కులు, తను ప్రియకు 962 మార్కులు, సంధ్య 921 మార్కులు సాధించారు. జూనియ ర్ ఇంటర్ లో ప్రవల్లిక 444 మార్కులు, కావ్యకు 427 మార్కులు, ప్రనిత్య 430 మార్కులు , రోషనీ 415 మార్కులు తో పాటు నూరు శాతం రిజల్ట్ తో %ంజన% కాలేజీ విజయకేతం ఎగురవేసిం ది. ఈ సందర్భంగా ఎస్.వి. కే. కాలేజ్ చైర్మన్ వంశీకృష్ణ శ్రీనివాస్ గారు అత్యధిక మార్పులు సాధించిన వారందరికీ స్వీట్లు తినిపించి శుభా కాంక్షలు తెలిపారు.

ఇంటర్ ఫలితాల విజయం లో ముఖ్య భూమికి పోషించిన సంస్థ డైరెక్టర్ , ప్రిన్సిపాల్ శ్రీ సత్యనారాయణని అభినందిం చారు.

ఈ కార్యక్రమంలో లెక్చరర్ ప్రసాద్ , నవీన్ , శిరీష , శైలజ , కిరణ , స్వర్ణలత , విద్యార్థులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో మట్టలాదివారం





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్ 13:**మట్టల ఆదివారం సందర్భంగా క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. క్రైస్తవులు 40 రోజులపాటు ఉపవాస ప్రార్థనలు చేస్తారు. ఈ మేరకు ఆదివారం ఆయా చర్చిల వద్దకు ఈతమట్టలు, ఖర్జూరపు మట్టలు అలంకరించి ప్రార్థనలకు హాజరయ్యారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు, తాడేపల్లిగూడెం పట్టణం, రూరల్ గ్రామాల్లోని వివిధ చర్చల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కొన్ని గ్రామాల్లో పట్నాల్లో వీధులు వెంబడి మట్టలు పట్టుకొని హోసన్న జయము అంటూ పాటల పాడుతూ ఊరేగింపు నిర్వహించారు. ఈ మేరకు తాడేపల్లిగూడెం లూథరన్ చర్చి పాస్టర్ రెవరెండ్ ఫీనెహాస్, రెవరెండ్ రత్నాకర్ ఆధ్వర్యంలో సంఘ పెద్దలు పిసిసి,ఎల్సిసి, డెలిగేట్స్ సంఘస్తులు రైల్వే స్టేషన్, టాక్సి స్టాండ్, తాలూకా ఆఫీస్ సెంటర్ మీదుగా ఊరేగింపు నిర్వహించారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలకు కంబాల 20,000 వేలు ఆర్థిక సాయం



**గోకవరం ,పెన్ పవర్,ఏప్రిల్ 13:** గోకవరం బంగాలిపేటలో అంబేద్కర్ జయంతి వేడుకలకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు 20 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. బంగాలిపేటకు చెందిన దళిత పెద్దలు, యువత తమ పేటలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని, అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించుకుంటామని, ఇందుకు సహకారం అందించాలని గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయానికి వచ్చి కంబాల శ్రీనివాసరావుని కోరారు. తక్షణమే స్పందించిన ఆయన అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే అంబేద్కర్ జయంతి వేడుకలకు 20,000 వేల రూపాయలు నగదును శనివారం రాత్రి వారికి అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, జాతీయ కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్సీ సోము వీర్రాజు ఆదేశాల మేరకు అంబేద్కర్ జయంతి వేడుకలు వాడ వాడల ఘనంగా నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనిలో భాగంగా ఆదివారం గ్రామాల్లోని అంబేద్కర్ విగ్రహాలను శుభ్రం చేసి, అక్కడ దీపాలు వెలిగించి, సోమవారం అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. దళితులకు ఏ కష్టం, ఏ సహాయం కావలసి వచ్చిన వారిని ఆదుకోవడానికి ఎల్లప్పుడు ముందుంటానన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, మేపెళ్ల సుబ్బారావు, వరసాల రవి, మందపాటి సతీష్, కేబుల్ రాజు, పిల్లి హర్ష తదితరులు పాల్గొన్నారు

## 12 వా ఆంధ్రప్రదేశ్ స్టేట్ సబ్ జూనియర్, సీనియర్ మాస్టర్స్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ ఛాంపిన్స్ షిప్




**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 13:**చోడవరం మండలం రాయపురాజు పేట గ్రామానికి చెందిన ప్రసాద్ కీ 12 వా ఆంధ్రప్రదేశ్ స్టేట్ సబ్ జూనియర్, సీనియర్ అండ్, మాస్టర్స్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ అండ్ బ్రెంచ్ ప్రెస్ ఛాంపియన్ షిప్ పొందినందుకు గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

## ఇంటర్ మీడియట్ ఫలితాల్లో సత్తా చాటిన శ్రీ విజ్ఞాన్ కళాశాల విద్యార్థులు.





**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 13:** మండల కేంద్రంలో ఉన్న శ్రీ విజ్ఞాన్ కళాశాల విద్యార్థులు శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో సత్తా చాటారు. అనకాపల్లి రూరల్ జిల్లాలో తిరుగులేని ప్రతిభను కనబరిచారు. ద్వితీయ సంవత్సరంలో బై పి సి లో బి. నవ్యశ్రీ 1000 మార్కులకు 988 మార్కులతో అనకాపల్లి జిల్లా లో అగ్రస్థానంలో నిలిచింది అదేవిధంగా ఏం. కుమారి 1000 మార్కులకు గాను 981 మార్కులు సాధించింది 900 పైబడి మార్కులతో 12 మంది విద్యార్థులు వున్నారు ఇంటర్ మొదటి సంవత్సరంలో కూడా ఎంపీసీ బి. జ్ఞాన ప్రసున 470 మార్కులకు465 మార్కులతో ఉత్తమ ప్రతిభను కనబరిచింది అదేవిధంగా ఏ. నాగలక్ష్మి 462 మార్కులతో 400 మార్కులు పైబడిన వారు ఎనిమిది మంది విద్యార్థులు ఉన్నారు ఇటువంటి విద్యార్థులను సమాజానికి ఉపయోగపడేలా తీర్చిదిద్దడమే మా లక్ష్యం కాలేజీ యాజమాన్యం కరస్పాండెంట్ ఈ. గోవిందరావు మరియు డైరెక్టర్లు బి. రామకృష్ణ,బి. జి. దామోదర్, వై. శ్రీను అధ్యాపక బృందం అభినందించారు

## ఆంధ్ర వనవాసి కళ్యాణ్ ఆశ్రమం - బాల సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్.



గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో స్థానిక కైలాసనాథ ఆలయ ప్రాంగణంలో ఆదివారం నాడు వనవాసి కళ్యాణ్ ఆశ్రమం వార్షికోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఆంధ్ర వనవాసి కళ్యాణ్ ఆశ్రమం ద్వారా బాల,బాలికలకు చిన్నతనం నుండే గిరిజన సాంప్రదాయాలు, ఆచారాలు, కట్టుబాట్లపై అవగాహన కల్పించడం చాలా ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గౌరీశంకర్రావు, ఆంధ్ర వనవాసి కళ్యాణ్ ఆశ్రమం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.గౌరన్నదొర, రాష్ట్ర క్రీడ ప్రముఖ్ కె.ఆనందరావు, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు పి.శ్రీదేవి, మన్యం జిల్లా అధ్యక్షులు టి.నాగభూషణం, ఏఎంసి చైర్మన్ కె కళావతి, ఎమ్మార్వో శేఖర్, సింహాచలం, భూషణ్, సుబ్బలక్ష్మి తదితరులు ఉన్నారు.

## ఆర్వీ నగర్ - పాలగడ్డ రహదారి పనులు ప్రారంభించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 13:**అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం ఆర్వీ నగర్ నుంచి పాలగెడ్డ వరకూ రహదారి పనులు ప్రారంబించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని మండలంలోని ఏడు పంచాయతీల గిరిజనులు హెచ్చరించారు. ఆదివారం దారకొండలో అఖిలపక్షాలు ఆద్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రహదారి నిర్మాణ సాధన కమిటీ ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా సోమవారం జీకేవీది, గాలికొండ, అమ్మవారి దారకొండ, దారకొండ, గుమ్మిరేవుల, దుప్పిలవాడ, సీలేరు, బొడ్డగండి పంచాయతీల్లో అంతర్రాష్ట్ర రహదారి పనులు ప్రారంబించాలని తీర్మానం చేయాలని నిర్ణయించారు. ఈ నెల 16న మరోసారి ఏడు పంచాయతీల సర్పంచులు, అఖిల పక్ష నేతలు సమావేశమై రహదారి పనులపై అధికారుల వైఖరిని నిరసిస్తూ ఆందోళన కు కార్యచరణ రూపొందిస్తామని గిరిజన సంఘనాయకుడు అంపురంగి బుజ్జిబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీలేరు సర్పంచ్ దుర్జో, అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కైలాసపట్నం బాణాసంచా ప్రమాద బాధితులకు

**కే.జీ.హెచ్. లో మెరుగైన వైద్యం సూపరింటెండెం ట్ డాక్టర్ శివానంద్**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 13 :** కోటవురట్ల మండలం కైలాసపట్నం గ్రామంలో బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన ప్రమా దంలో గాయపడిన బాధితులకు కేజీహెచ్‌లో మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు ఆసుపత్రి సూ పరింటెండెంట్ డాక్టర్ శివానంద్ తెలిపారు.ఈ మేరకు ఆయన ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ, "ప్రమాదం జరిగిన వెంటనే బాధి తులను కేజీహెచ్‌కు తరలించి అత్యవసర చికిత్స ప్రారంభించాం. కొంతమంది బాధితుల పరిస్థితి విషమంగా ఉండడంతో వారిని ప్రత్యేక వైద్య పర్యవేక్షణలో ఉంచాం. రెండు మూడు రోజుల పాటు అబ్జర్వేషన్‌లో ఉంచి అవసరమైన అన్ని వైద్య చికిత్సలు అందిస్తున్నాం," అని పేర్కొన్నారు. బాధితుల ఆరోగ్యంపై నిరంత రంగా డాక్టర్లు పర్యవేక్షణ కొనసాగిస్తున్నారని, వారి ఆరోగ్య పరిస్థితిని మెరుగుపరిచేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలకు రూ. 10,000 ఆర్థిక సాయం...

**సొంత నిధులు అందజేసిన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 13 :** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సంద ర్భంగా నిర్వహించనున్న అన్నదాన కార్యక్రమా లకు మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ వైసి పి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ విరాళం అందించారు. ఆశీలమెట్ట పార్టీ కార్యాల యంలో ఆదివారం ఉదయం ఇరువురికి రూ. 5000 చొప్పున నగదు ను అందజేశారు. 30వ వార్డు తాడి వీధి సచివాలయం అంబేద్కర్ విగ్ర హం దగ్గర, అలాగే 34వ వార్డు కొబ్బరి తోటలో సోమవారం జరగనున్న అంబేద్కర్ జయంతి వేడుకలు పురస్కరించుకుని అయా యంగ్ స్టా ర్స్ సంఘం అధ్యక్షుడు సబ్బవరపు శివ, అంబేద్కర్ యువ సేవా సంఘం అధ్యక్షులు గాలి పార్వతి ల ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలకు తన వంతు సాయంగా రూ.10, 000విరాళం అందించామని వాసుపల్లి గణేష్ కుమార్ వెల్ల డించారు. భారత రాజ్యాంగం ద్వారా సమాన త్వాన్ని, స్వేచ్ఛను అందించిన మహనీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆశయా లుతో నడిచే ఏకైక పార్టీ వైసిపి మాత్రమే అన్నారు. నాడు ముఖ్యమంత్రి గా జగన్మోహన్ రెడ్డి పేదల సంక్షేమానికి పెద్ద పేట వేస్తూ కొట్లాది రూపాయలు అవినీతి రహితంగా పేదలకు చేరవేసిన ఘనత జగన్మోహన్ రెడ్డిదే అన్నారు. పేదవాడు అభివృద్ధి చెందుతేనే దేశం అభివృద్ధి చెందుతుందని చెప్పిన అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అమలు చేసిన ప్రభుత్వం కూడా వైయస్సార్సీపీ నేనని గుర్తు చేశారు. నేడు మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు అంబేద్కర్ లాంటి మహనీయుల ఆశయాలను, ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. అత్యధిక పేదరికం కలిగిన దక్షిణ నియోజకవర్గం అభివృ ద్ధికి తానెంతో కృషి చేశానని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కావాలన్నా పేదలకు మళ్ళీ సంక్షేమ అందాలన్నా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి గా వైయస్సార్సీపి ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. విశాఖ వైస్సార్సీపీ జిల్లా ఆర్.టి. ఐ అధ్యక్షుల వడ్డాది దిలీప్, క్యాషియర్ రాజేష్, పొతేల్ అప్పారావు, పుక్కల రవి,పుక్కల సురే ష్, సబ్బవరపు గంగరాజు తదితరులు పాల్గొ న్నారు.

# మా మాట నిలబెట్టుకున్నాం







- యాంకర్ ప్రదీప్ మాచిరాజు ప్రధాన పాత్రలో
- అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి చిత్రం
- ఆద్యంతం సినిమా హాల్లో నవ్వులు పుయిస్తుం ది..హీరో ప్రదీప్ మాచిరాజు

**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, ఏప్రిల్ 13 :** యాంకర్ ప్రదీప్ మాచిరాజు ప్రధాన పాత్రలో నటించిన సరికొత్త చిత్రం 'అక్కడ అమ్మాయి. ఇక్కడ అబ్బాయి' దీపిక పిల్లి కథానాయిక. దర్శకద్వయం నితిన్–భరత్ దీనిని రూపొందిం చారు. శుక్రవారం ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. తాజాగా ఈ సినిమా సక్సెస్ టూర్ నగరంలో జరిగింది. అనంతరం దశపల్ల హోటల్లో జరిగిన మీడియా సమావేశంలో పాల్గొన్న ప్రదీప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తమ చిత్రా నికి సపోర్ట్ చేసిన మహేష్ బాబు, రాంచరణ్ కి ధన్యవాదాలు చెప్పారు.మాకెంతో సంతోషంగా ఉంది. ఏప్రిల్ 11వ తేదీని మా జీవితాల్లో మర్చిపోలేం. మా చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించిన రోజు అది. సినిమా ఆద్యంతం ప్రేక్షకులు నవ్వుకుంటా రని మేము మాటిచ్చాం. ఆ మాట నిలబెట్టుకు న్న రోజు అది. మాకెంతో సపోర్ట్ నిలిచిన డిస్ట్రి బ్యూటర్స్ కి ధన్యవాదాలు అన్నారు.. ప్రేక్షకుల ఒరిజినల్ రియాక్షన్స్ చూడాలనే ఉద్దేశంతో థియేటర్లలో దాక్కొని సినిమా చూశాం. వాళ్లు ఎంతగానో నవ్వుతుంటే మాకెంతో సంతోషంగా అనిపించింది. ఇలాంటి క్లీన్ కామెడీ ఎంటర్టైనర్ చూసి చాలా రోజులు అయిందని వారు అంటు న్నారు. ఇలాంటి కథను రాసి.అందులో మమ్మ ల్ని భాగం చేసిన దర్శకులు నితిన్, భరత్ కి ధన్యవాదాలు. అలాగే ఈ సినిమా కోసం శ్రమిం చిన ప్రతి ఒక్కరికీ థాంక్యూ" అని ప్రదీప్ తెలి పారు. నటుడు నాని త్వరలో ఈ సినిమా చూడ నున్నారని ఆయన చెప్పారు. ప్రేక్షకుల నుంచి వస్తోన్న స్పందన చూసి నాని తనకు ఫోన్ చేశా రని తెలిపారు. సినిమా విజయం పట్ల కంగ్రాట్స్. చెప్పారన్నారు.అనంతరం కమెడియన్ జబర్దస్త్ గెటప్ శ్రీను మాట్లాడుతూ మంచి క్యారెక్టర్ ఇచ్చి ప్రేక్షకులను ఆద్యంతం నవ్వించే అవకాశం కల్పించినందుకు దర్శకలకు ధన్యవాదాలు తెలిపారు సినిమా మొత్తం నాతో పాటు వెన్నెల కిషోర్ సత్య బ్రహ్మానందం గారి లాంటి సీనియర్ యాక్టర్స్ తో మేము చేసిన సీన్స్ కడుపుబ్బ నవ్వించడం తమకిఆనందాన్ని కలిగిస్తుంది అన్నా రు..అనంతరం హీరోయిన్ దీపిక మాట్లాడుతూ, ప్రేక్షకులు ఇంతగా ఈ చిత్రాన్ని ఆదరించడం సం తోషంగా ఉందన్నారు.దర్శకులు నితిన్– భర త్ మాట్లాడుతూ మేమున్ ఏది నమ్మి నిర్మించ మో అదిసక్సెస్ ద్వారా సంతోషంగా ఉందన్నారు.

## గిరిజన సహకార సంస్థలో అంతా అవినీతి, అక్రమలే

**దండకారణ్య ఉద్యోగ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోడా ఆనంద్**



**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 13:** అల్లూరి జిల్లాలో ఉన్న వివిధ గిరిజన సహకార సంస్థలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరుగుతుందని దండకారణ్య ఉద్యోగ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోడా ఆనంద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు, పేరుకే గిరిజన సహకార సంస్థ కానీ పెత్తనం అంతా గిరిజనేతరులదే అని ఆవేదన వ్యక్తం చేశారు, త్వరలో ప్రకటించబోతున్న ప్రమోషన్ విషయంలో జిసిసి లో పని చేస్తున్నా ఒక వ్యక్తి ముడుపుల వ్యవహారం లో అత్యంత రహస్యంగా నడిపిస్తున్నారని ఒక్కొకరి దగ్గర నుండి 3 నుండి 5 లక్షలు వరకూ తీసుకోని అర్హత లేని వారికి అందలం ఎక్కించి అర్హులకు అన్యాయం చెయ్యాలని చూస్తున్నారని త్వరలో వివరాలతో బయటపెడతామని హెచ్చరించారు, అలాగే ప్రస్తుతం పనిచేస్తున్నా వారిలో కూడా సీనియర్ వారికీ పక్కన పెట్టి జూనియర్ జూనియర్ వారికి ఎఫ్ఏసి మేనేజర్ గా బాధ్యతలు ఇస్తున్నారని మరికొందరైతే రెండేసి చోట్ల విధులు నిర్వర్తిస్తున్నారని అన్నారు, గతం లో అనేక అక్రమాలు చేసి సస్పెండ్ అయినవారికి ప్రస్తుతం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని ఎద్దేవా చేశారు, తక్షణం జీసీసి ఛైర్మన్ గారు మరియు ఎండి గారు స్పందించి క్రింది స్థాయిలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో దోషులను అన్ని ఆధారాలతో ప్రజాక్షేత్రంలో నిలబెట్టి న్యాయపోరాటం చేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమం లో దండకారణ్య ఉద్యోగ సమితి రాష్ట్ర నాయకులు మోహిని, ఆనంద కుమారి, చిట్టిబాబు, సతీష్, సావిత్రి, కావడం కాసులమ్మ, వెంకయ్యమ్మ పాల్గోన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణకై అందరూ కలిసి పోరాడాలి

**సినీ నటులు ఆర్.నారాయణమూర్తి పిలుపు**




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 13 :**ప్రజానాట్యమండలి కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాల్లో భాగంగా రాజ్యాంగ పరిరక్షణ సమ్మేళనం పేరు తో నిర్వహించిన కళాకారుల ర్యాలీ ఎల్ఐసి బిల్డింగ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆర్ నారాయ ణ మూర్తి జండా ఊపి ప్రారంభించారు. ఈ ఊరేగింపులో కళాకారులు జిల్లా నలుమూలల నుంచి డప్పులు తీన్మార్లు కోలాటాలు డాన్సులు నాటికలు వేసే కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం వరకు ర్యాలీ జరిగింది అనంతరం జరిగిన ప్రారంభ సభలో అంబేద్కర్ హుప్మీ జ్యోతిరావు పూలే బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటాలకు సినీ నటులు దర్శకులు ఆర్ నారాయణ మూర్తి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు లోకనాథం ఆం ద్ర మాల్యాద్రి కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి అరుణ్ జీ వై రాజు పూలమాలల వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సభలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు లోకనాథం మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి దళితులు మైనారిటీ లు పై దాడులు చేస్తుందన్నారు అలాగే కవులు కళాకారులపై దాడులు చేస్తుందని ప్రశ్నించేవారి గొంతు నొక్కుతున్నదని కార్మిక చట్టాలను మార్చి వేసి ప్రభుత్వ రంగ పరిశ్రమలు ప్రైవేటీకరణచేసి చదువుకున్న యువకుతకు నిరుద్యోగులుగా తయారు చేస్తుందని ఉపాధి అవకాశాలు నిర్వీ ర్యం చేస్తుందని దుయ్యబట్టారు సినీ నటులు నిర్మాత పీపుల్ స్టార్ ఆర్ నారాయణ మూర్తి మాట్లాడుతూ దేశంలో కార్మికులు పీడితులు తాడితులు దళిత బడుగు బలహీన వర్గాల తరుపున పోరాడే లాల్ నిల్ జెండాలు కలిసి పెద్ద ఎత్తున పోరాటం చేసి భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని మతోన్మాది చర్యల్ని తిప్పి కొట్టాలని కవులు కళాకారులంతా గొంతెత్తి ప్ర శ్నించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో కళాకారులు పెద్ద ఎత్తున భాగస్వాములై రా జ్యాంగ పరిరక్షణకు కంకణబద్ధులు కావాలని కొనియాడారు కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆంద్రా మాల్యాద్రి మాట్లాడుతూ దళితుల పక్షాన దళి తుల అభ్యున్నతి కోసం ఉద్యోగాల అవకాశాల కోసం రిజర్వేషన్ల అమలు కోసం కెవిపిఎస్ అనేక పోరాటాలు చేస్తుందని ఈ కార్యక్రమం ప్రజానా ట్యమండలి కెవిపిఎస్ కలిసి నిర్వహించడం అం బేద్కర్ కు అర్పించే ఘన నివాళి అని తెలియజే శారు ,పిఎన్ఎమ్ జిల్లా అధ్యక్షులు జి రమణ కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి టి చిరంజీవి సభా కార్యక్రమానికి అధ్యక్షత వహించగా ఈ సభలో పిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి ఎం చంటి కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సుబ్బన్న వై రాజు కే సత్యనా రాయణ జి స్టాలిన్ ఎం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సభలో దింసా నృత్యం రాజ్యాంగ పరిరక్షణ నాటిక బాలబాలికల నృత్య ప్రదర్శనలు మహి ళా కోలాట బృందాలు దేశభక్తి గేయాలు చూప రులను ఆకర్షించాయి కళాకారుల ప్రదర్శనలో అంబేద్కర్ వేషధారణ ఆకట్టుకుంది. ఈ కార్యక్ర మంలో పాల్గొన్న కళాకారులు అందరికీ ఆర్ నా రాయణ మూర్తి, కే లోకనాథం, ఆంధ్రమాల్యాద్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందజేయ డం జరిగింది.

## చింతపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్సైలు

**చైతన్య, రాంబాబు బాధ్యతలు స్వీకరణ.**





**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 13:–** చింతపల్లి ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఎస్సైలు గా వై చైతన్య, నెల్లి రాంబాబు లు ఆదివారం బాధ్యతల స్వీకరించారు. అల్లూరి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తించిన వై చైతన్య, అనకాపల్లి జిల్లా ఎలమంచిలి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తించిన నెల్లి రాంబాబు ఇద్దరు పదోన్నతి పై చింతపల్లి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయానికి ఎస్సైలుగా బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన ఎస్ ఐ లు ఎక్సైజ్ శాఖ సి ఐ జె కూర్మారావు మర్యాదపూర్వకంగా కలిశారు వారు మాట్లాడుతూ మండలంలోని ఎక్కడైనా నాటు సారా తయారీ, క్రయవిక్రయాలు జరిపిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎవరైనా గుట్టుచప్పుడుగా నాటు సార తయారీ, క్రయవిక్రయాలు చేపడితే సమాచారం అందించగలరని, సమాచారం తెలిపిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడునన్నారు. నాటు సార రహిత సమాజం మార్పు కొరకు ప్రజలు సహాయ సహకారాలు అందించాలని వారు అన్నారు.

## బాణసంచా పేలుడు ఘటనపై జెడ్పీ చైర్ పర్సన్ దిగ్భ్రాంతి



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 13.** అనకాపల్లి జిల్లా, కోటవురట్ల మండలం, కైలాసపట్నంలో బాణాసంచా పేలుడు ఘటన దురదృష్టకరమని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ఎనిమిది మంది మృతి చెందటం బాధాకరమన్నారు. ఇంకా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని సమాచారం ఉందనీ, ఈ ప్రమాదంలో గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆమె ప్రభుత్వాని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి క్షతగాత్రులను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని, మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు చొప్పున నష్టపరిహారం అందించాలని, ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులకు ప్రమాద తీవ్రతను బట్టి పది నుంచి రూ 25 లక్షలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఘనంగా శ్రీ సీతారాముల విగ్రహ ప్రతిష్ట.





**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 13,** చోడవరం మండలంలోని సింహాద్రిపురం శివారు పాతిక గ్రామంలో ఆదివారం శ్రీ మహా గణపతి,శ్రీ సీతాసమేత శ్రీరామచంద్ర మూర్తి సహిత లక్ష్మీదేవి ఆలయ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉత్తరాంధ్ర ప్రముఖ ఘనాపాఠి, వేద స్మార్త పండితులు శ్రీ పాకల కామేశ్వరరావు (మామిడిపల్లి) వారి ఆధ్వర్యంలో ప్రముఖ స్మార్త పండితులు పాకల విశ్వనాథం ఆధ్వర్యంలో ప్రతిష్ట నిర్వాహణ జరిపించారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర తెలుగు రైతుఉప అధ్యక్షుడు గూనురుమల్లు నాయుడు సబ్బవరపు మల్లు నాయుడుపాతిక గ్రామస్తులు, పెద్దలు, భక్తులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీకి నిలువుటద్దం

## మానవత్వం చాటుకున్న జీపు డ్రైవరు



**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 13** : ఆ జీపు డ్రైవరు నిజాయితీకి నిలువుటద్దం. ప్రయాణికులకు మరింత నమ్మకం కలిగే విధంగా మానవత్వాన్ని చాటుకున్నాడు. దీంతో ఆ జీపు డ్రైవర్ ని పలువురు అభినందించారు. వివరాలు పరిశీలిస్తే చోడవరం బాలాజీ నగర్ కి చెందిన సత్తిబాబు (రంగీలా)అనే జీపు డ్రైవర్ తన జీపులో ఒక ప్రయాణికుడు మర్చిపోయిన రెండు లక్షల అరవై వేల రూపాయలు నగదును నిజాయితీగా ఆ ప్రయాణికుడికి అందించాడు. విశాఖకు చెందిన ఆ ప్రయాణికుడు ఈనెల 12వ తేదీన చోడవరం నుంచి జీపులో పాడేరు వెళ్ళాడు. పాడేరు నుంచి తిరిగి చోడవరం లో దిగి తన దగ్గర ఉన్న 2,60,000 బ్యాంకులో వేయలని భావించాడు. అయితే డబ్బు మర్చిపోయి జీప్ దిగి వెళ్లిపోయాడు. తదుపరి తన డబ్బు గుర్తుకు వచ్చి సీసీ కెమెరాల ఆధారంగా జీపుని గుర్తించి డ్రైవర్ సత్తిబాబును తన డబ్బు గురించి వాకబ్ చేశాడు. అయితే నిన్న సాయంత్రం ఈ డబ్బు గురించి జీప్ లో ఉన్న ప్రయాణికులు అందర్నీ అడిగానని ఎవరివి కాదన్నారని చెప్పాడు. దీంతో ఎంక్వయిరీ చేసి డబ్బు ఎవరివైతే వారికి ఇచ్చేద్దామనుకున్నాని, ఈలోగా మీరే వచ్చారని చెబుతూ ఆ డబ్బును విశాఖ చెందిన ఆ వ్యక్తికి అందజేశాడు. దీంతో ఆనందం చేసిన అతడు జీపు డ్రైవర్ ని అభినందించాడు. ఈ సంఘటన చూసిన తోటి జీపు డ్రైవర్లు స్థానికులు డ్రైవర్ సత్తిబాబును అభినందిస్తూ నీలాంటి నిజాయితీ గల డ్రైవర్లు మూలంగా ప్రయాణికులు ఇంకా ప్రైవేట్ వాహనాల ప్రయాణిస్తున్నారని కొనియాడారు.

## మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

**సంపంగి వాసు,సత్యవతి దంపతుల ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు**




**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, విశాఖపట్నం ఏప్రిల్ 13:**13 వార్డు జైభీంనగర్ లో వాసు టెంట్ హౌస్ నిర్వాహకులు ప్రసంగి సత్యవతి,వాసు (కేబుల్)దంపతుల ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేశారు. రోజురోజుకీ పెరుగుతున్న ఎండ తీవ్రతకు ప్రజల దాహాన్ని తీర్చేందుకు వేసవికాలం అంతా మజ్జిగ చలివేంద్రం నిర్వహిస్తున్నట్లు వాసు దంపతులు తెలియజేశారు. ప్రతి సంవత్సరం వివిధ దేవాలయాల్లో నిర్వహించే ఆధ్యాత్మిక కార్యక్రమాలలో అన్న సమారాధన,ప్రసాదాలు ఏర్పాట్లును తమ దంపతుల ఆధ్వర్యంలో సామాజిక బాధ్యతనునిర్వహిస్తున్నమని, అదేవిధంగా వేసవిని దృష్టిలో ఉంచుకొని ప్రజల దాహాన్ని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం సంతోషంగా భావిస్తున్నామని వారు అన్నారు.దంపతులు పాదచారులకు,ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలోబత్తిన వెంకట్. బుడతా బుజ్జి.సిరపురపు నర్సింగ్ కుమార్.పీర్బాబు. అప్పారావు.తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ జెన్కో ఉద్యోగ నియామక వివాదం పై ఎస్పీతో భేటీ

**పది రోజుల్లో డిపార్ట్మెంట్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తామని ఎస్పీ హామీ.**

**డీఎల్ ఓ రాష్ట్ర కోఆర్డినేటర్ వనుగు శేషాద్రి, కార్యదర్శి కాంతారావు**



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 13.** ఆంధ్ర, ఒడిస్సా సరిహద్దు ప్రాంతంలో గల మచ్ ఖండ్ పవర్ ప్రాజెక్ట్ ఉద్యోగం నియామకంలో జరిగిన వివాదంపై అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్ తో భేటీ అయినట్లు దండకారణ్య విమోచన సమితి రాష్ట్ర కో ఆర్డినేటర్ వనుగు శేషాద్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం పాత్రికేయులతో మాట్లాడుతూ.. ఆంధ్ర, ఒడిస్సా సరిహద్దు ప్రాంతంలో గల మచ్ ఖండ్ పవర్ ప్రాజెక్ట్ లో ఉద్యోగ నియామకల విషయమై గత ఐదు సంవత్సరముల నుండి కొనసాగుతున్న వివాదాని గూర్చి ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఐదుగురికి ఉద్యోగాలు చేసుకొనుటకు అవకాశం కల్పించాలని గురువారం,11వ తేదీన అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్ధర్ ను కలిసి వినతి పత్రం అందించినట్లు తెలిపారు. ఆంధ్ర, ఒడిస్సా ఇరు రాష్ట్రాల సంబంధిత జిల్లా కలెక్టర్ ల తో, రెవెన్యూశాఖ అధికారులతో, జెన్కో అధికారులతో సంయుక్త సమావేశం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. దీనిపై స్పందించిన ఎస్పీ 10రోజులో సమావేశం ఏర్పాటుకు హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దండకారణ్య విమోచన సమితి కార్యదర్శి సిరిగం బాలకృష్ణ, నాయకులు సోనబుసియా మదన, మడ్డి సీతారాం తదితరులు పాల్గొన్నట్టు పేర్కొన్నారు.

# అనకాపల్లి, కోటవురట్ల లో బాణసంచా పేలుడు











# కుక్క కరవడంతో హెల్త్ వర్కర్ మృతి

**వ్యాక్సిన్ వేసినప్పటికీ మృతి చెందిన గసాడి రమ్యశ్రీ**

**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 13** :చింతపల్లి మండలంలోని లోతుగెడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని బెన్నవరం పంచాయతీలో హెల్త్ వర్కర్ (ఎంఎల్ హెచ్ పి)గా విధులు నిర్వర్తిస్తున్న గసాడి రమ్యశ్రీ (23) ఆదివారం మృతి చెందింది.గత మూడు నెలల క్రితం కుక్క కరడం జరిగింది, వ్యాక్సిన్ వేసినప్పటికీ మృతి చెందినది గసాడి మల్లేశ్వరరావు తెలిపారు కష్టలెన్నో పడ్డావు కన్నీళ్లే దిగమింగావు కన్నా తండ్రే లేకున్నను దైర్యంగా నిలిచావుకుటుంబానికి పెద్ద దిక్కుగా కుడిభుజంలానిలిచావుసమస్యలన్నీ దాటి సంతోషం చేరేలోపే లోకాన్ని విడిచావు మరల కుటుంబాన్ని అనాధ చేసావు కష్టం వైపు త్రోసేశావు బంగారు తల్లి లోతుగడ్డ జంక్షన్ లో ఉంటున్న కుటుంబం వారి బంధువులు గాసాడి మల్లేశ్వరరావు చల్లంగి కృష్ణారావు గసాడి గిరిబాబు మజ్జి మంగళన్న విచారణ చేసి తీవ్ర సంతాపం తెలిపారు



# కళ్యాణ మహోత్సవాలకు హాజరైన కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు.



**గుమ్మలక్ష్మీపురం 13, ఏప్రిల్ పెన్ పవర్:**

గుమ్మలక్ష్మీపురం మండలంలో గల, పి.ఆమిటి గ్రామానికి చెందిన తాడంగి.రామారావు (తెలుగు దేశం సీనియర్ నాయకులు) కుమారి దంపతులు ఆహ్వానం మేరకు తాడంగి వారి కళ్యాణ మహోత్సవానికి హాజరై, చి. వై.వి.వి.ఎస్. వరప్రసాద్, చి.ల.సౌ మాధురి లను.. అలాగే దుడ్డుఖల్లు గ్రామానికి చెందిన మండంగి.రాముడు, జ్యోతి, దంపతులు ఆహ్వానం మేరకు మండంగి వారి కళ్యాణ వేడుకకు హాజరై చి. ల. సౌ అనూష ను ప్రభుత్వ విప్ %డ% కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక. జగదీశ్వరి ఆదివారం నాడు హాజరై నూతన జంటలను ఆశీర్వదించారు.

ఆమె వెంట కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ విగ్రహం వద్ద స్వచ్ఛభారత్

**బిజెపి పార్టీ ఆదేశాల మేరకు అంబేద్కర్ విగ్రహం వద్ద స్వచ్ఛభారత్ దీపారాధనలు**

**బిజెపి జిల్లా కార్యదర్శి చావలి సుబ్బలక్ష్మి.తూర్పు కో కన్వీనర్ మధుపాడ సన్యాసిరావు**



**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, విశాఖపట్నంఏప్రిల్13:**తూర్పు నియోజకవర్గం ఆరిలోవ మండలం.బీజేపీ పార్టీ ఆదేశం మేరకు ఆదివారం వార్డులలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించి అనంతరం దీపారాధన కార్యక్రమం చేపట్టారు,కార్యక్రమంలో తూర్పు నియోజక కో కన్వీనర్ మధుపాడ సన్యాసిరావు.జిల్లా బిజెపి కార్యదర్శి చావలి సుబ్బలక్ష్మి. తెలియజేశారు జిల్లా చేనేత విభాగ అధ్యక్షులు తెడ్లపు అప్పారావు ప్రధాన కార్యదర్శి పచ్చారి సత్యనారాయణ.జిల్లా స్వచ్ఛ భారత్ కన్వీనర్ లెంక శ్రీ రామ్ బిజెపి సీనియర్ నాయకులు వడ్డే నాగరాజు.12 వార్డు అధ్యక్షులు.సత్యనారాయణ.కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో మట్టల ఆదివారం

## ఈత మట్టలతో క్రైస్తవుల ర్యాలీలు

## చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు





**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 13 :** పెద్దాపురం పట్టణ, మండల పరిధిలోని గ్రామాల్లో క్రైస్తవులు మట్టల ఆదివారం వేడుకను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ చర్చిలలో మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేసి, దైవ సందేశాలు వినిపించారు. చిన్నారులు నూతన వస్త్రాలు ధరించి ఈత మట్టలను పూలతో సుందరంగా అలంకరించి వాటిని చేత పట్టుకుని ప్రార్థనా గీతాలు ఆలపిస్తూ పుర వీధుల్లో ర్యాలీ చేపట్టారు. పెద్దాపురం - జగ్గంపేట రహదారిలో గల తండ్రి కుమార పరిశుద్ధాత్మ మినిస్ట్రీస్ లో పాస్టర్ పరంజ్యోతి మట్టల ఆదివారం పురస్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి దైవ సందేశం అందించారు. ప్రజలంతా ప్రేమ, సహనం, శాంతిని అలవరచుకుని క్రీస్తు మార్గంలో పయనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి ఫౌండర్ రౌతు సూరిబాబు, పాస్టర్ డానియల్ వరప్రసాద్, అధిక సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గం ఎంపిక: తొమ్మిదో సారి సుబ్బారెడ్డి



**అనపర్తి పెన్ పవర్ ఏప్రిల్ 13:** స్వామి వివేకానంద స్ఫూర్తితో గత ఇరవై మూడు సంవత్సరాలుగా సమాజానికి సేవలు అందిస్తున్న అనపర్తి శ్రీరామకృష్ణ సేవా సమితికి కార్యవర్గ ఎంపికలు జరిగాయి. అధ్యక్షుడిగా ఆంధ్రప్రదేశ్ పౌల్ట్రీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి పడాల సుబ్బారెడ్డి తొమ్మిదవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం అనపర్తి ప్రాంతీయ కోళ్ళ రైతుల సంక్షేమ సంఘం సెమినార్ హాల్లో జరిగిన సర్వసభ్య సమావేశంలో 2025వ - 2026 సంవత్సరానికి సమితి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులు గా సత్తి వెంకట రెడ్డి (బులితమ్మ), తేతలి సుందర రామారెడ్డి, సత్తి రామకృష్ణా రెడ్డి (రాంబాబు), పి వై ఎస్ వి. సతీష్, ప్రధాన కార్యదర్శిగా నల్లమిల్లి సుబ్బారెడ్డి, కార్యదర్శులుగా నల్లమిల్లి శ్రీనివాస రెడ్డి (289),తాడి చంద్రశేఖర్ రెడ్డి, కొవ్వూరి సుత్తిరెడ్డి, మల్లిడి శ్రీనివాసరెడ్డి (లెఫ్ట్), కోశాధికారిగా దాట్ల ప్రతాప్ వర్మతో పాటు 30 మంది సభ్యులుగా ఉన్నారు. ఇటీవల సమితి సేవలకు గుర్తింపుగా లభించిన రాష్ట్ర ఉగాది పురస్కారాన్ని,అందుకున్న ప్రధాన కార్యదర్శి నల్లమిల్లి సుబ్బా రెడ్డిని ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. అనంతరం సమితి అధ్యక్షులు పడాల సుబ్బారెడ్డి మాట్లాడుతూ సమితి ద్వారా సమాజానికి సేవలు అందించడం గౌరవంగా భావిస్తున్నానన్నారు. రామకృష్ణ మిషన్ సభ్యుడు దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ సమితి సేవలు ద్వారా అనపర్తి ప్రతిష్ఠను ఇనుమడింపజేయడంతో పాటు సమితి సేవా కార్యక్రమాల్లో ఔత్సాహికులైన మరింత మందిని భాగస్వాములుగా చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. నూతన కార్యవర్గానికి రాజమండ్రి రామకృష్ణ మఠం అధ్యక్షులు స్వామి పరిజ్ఞేయానందజీ మహరాజ్, శాసన సభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, పూర్వ శాసన సభ్యులు డా.సత్తి సూర్యనారాయణ రెడ్డి, డా. నల్లమిల్లి శేషారెడ్డి, ప్రముఖ హైకోర్టు న్యాయవాది నల్లమిల్లి శివారెడ్డి, జిబిఆర్ విద్యా సంస్థల అధినేత తేతలి ఆదిరెడ్డి (కొండబాబు), కర్ణాటక రాష్ట్ర బిజెపి నాయకులు సత్తి త్రినాథ రెడ్డి తదితరుల అభినందనలు తెలిపారు.

# కాకినాడ సిటీ పోలీస్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమం



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 13 :** కాకినాడ ట్రాఫిక్-1 సిఐ ఎన్. రమేష్ పీ ఎస్ ఆర్ లా కాలేజ్, తూరంగి విద్యార్థిని విద్యార్థులకు కాకినాడ ట్రాఫిక్ - 1 పోలీస్ స్టేషన్ నందు ట్రాఫిక్ రూల్స్ అండ్ రెగ్యులేషన్ పైన,హెల్మెట్ వాడకం పైన, కొత్త ట్రాఫిక్ జరిమానాల పైన సైబర్ నేరాలపైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పిస్తూ మోటార్ సైకిల్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ధరించకపోవుట వలన జరుగుతున్న ప్రమాదాలు గురించి,ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ చేయరాదని.వాహనములను అతి వేగముగా నడపడం,
మద్యం సేవించి వాహనాలు నడపడం వలన కలుగు ప్రమాదాలు గురించి వారికి వివరించడం జరిగింది. ద్విచక్ర వాహనాలపై వెళ్లే టప్పుడు ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని, కార్లు నడిపేవారు సీటు బెల్టుపెట్టుకోవాలని తెలిపారు.అతివేగం అనర్థదాయకమని,మద్యం తాగి వాహనం నడపవద్దని,సెల్ ఫోన్లో మాట్లాడుతూడ్రైవింగ్ చేయరాదని తెలియజేయడం జరిగినది.

# జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో శక్తి యాప్ పై అవగాహన



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 13 :** కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ వారి ఆదేశాల మేరకు కాకినాడ జిల్లాలో హైస్కూల్స్, కళాశాలలో సైబర్ నేరాలు, డ్రగ్స్ వినియోగం, ట్రాఫిక్ రూల్స్, మహిళల భద్రతకై రూపొందించిన శక్తి యాప్ గురించి అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన కార్యక్రమాల్ని నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లాలో కాకినాడ నగరం జగన్నాయకపూర్ బీసీ గర్ల్స్ హాస్టల్,కాకినాడ నగరం మెయిన్ రోడ్ నందు షాపింగ్ మాల్స్ నందు కాకినాడ మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. రామచంద్రరావు ఆధ్వర్యములో ఈ కార్యక్రమములు జరిగాయి.వీటితో పాటు గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ , కెరియర్ పట్ల ఉండాల్సిన బాధ్యత మరియు మహిళలు బాలికల రక్షణ కోసం అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించాల్సిన టోల్ ఫ్రీ నంబర్ 112 మరియు జిల్లా పోలీస్ వాట్సాప్ నెంబర్ 9494 933 233 సంప్రదించాల్సిందిగా తెలిపారు.

# పత్రికా విలేఖరిని బెదిరించిన బియ్యం అక్రమ దారుణ్ణి అరెస్టు చేయాలి

## మావులూరి సురేష్ నాయుడు



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 13 :** సమాజం బాగుకోసం నిరంతరం ఎండనక వాననక చీకటనక చలి అనక కష్టపడి పనిచేసి విలేఖరులను బెదిరిస్తే సహించేది లేదని జనసేన నాయకులు మావులూరి సురేష్ అన్నారు.కాకినాడ జిల్లా పెదపూడి మండలంలో జరుగుతున్న రేషన్ బియ్యం అక్రమ కొనుగోలు వ్యవహారం పై వార్త ప్రచురించగా సదరు అక్రమ దారుడు విలేఖరుకు ఫోన్ చేసి పరుష పదజాలంతో దుర్భాషలాడి చంపేస్తానని బెదిరించడం తనను ఎంతగానో కలచివేసింది అన్నారు.దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.ప్రజాసమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధి గా నిలుస్తూ నిజాలను వెలుగులోకి తెచ్చే ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే మీడియా ను బెదిరించడం అమానుషం అని ఆయన పేర్కొన్నారు.వెంటనే ఆ బియ్యం అక్రమ దారుణ్ణి అరెస్టు చేసి జైల్లో చిప్పకూడు పెట్టించినట్లయితే ఇలాంటి బియ్యం స్మగ్లింగ్ చేసే వారందరికీ గుణపాఠం గా ఉంటుందని మరొకసారి ఇలాంటి బెదిరింపులకు పాల్పడే చర్యకు పూనుకోరు అని ఆయన అన్నారు.

# ఐటీడీఏ లో నేడు గ్రీవెన్స్ రద్దు



**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ ,ఏప్రిల్ 13:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా సోమవారం ప్రభుత్వ సెలవు దినం పురస్కరించుకొని ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) రద్దు చేసినట్లు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం తెలిపారు. రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం జరగాల్సిన గ్రీవెన్స్ జరగదని, కాబట్టి ఏజెన్సీ ప్రాంతంలోని ప్రజలందరూ వారి సమస్యలపై వినతులు ఇచ్చేందుకు సోమవారం ఐటీడీఏ కార్యాలయానికి రావద్దని ఐటిడిఏ పిఓ సింహాచలం విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని గిరిజన ప్రాంతంలో ప్రజలందరూ గమనించాలని ఐటీడీఏ అధికారులు సూచించారు.

## మేయర్ పై అవిశ్వాస తీర్మానం పెట్టిన నేప థ్యంలో

# హెూటల్ లో సమావేశమైన కూటమి ప్రజా ప్రతినిధులు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 13 :**
మేయర్ పై అవిశ్వాస తీర్మానం పెట్టిన నేపథ్యం లో దశపల్లా ఎగ్జిక్యూటివ్ కోర్టు హెూట ల్ లో కూటమి ప్రజాప్రతినిధులు ఆదివారం సమావే శమయ్యారు. మేయర్ ఎన్నిక నేపథ్యం లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మె ల్యే పల్లా శ్రీనివాస్, విశాఖ ఎం పి.ఎం భరత్, ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణ బాబు, విష్ణు కుమార్ రాజు,కొణతాల రామకృష్ణ, వంశీ కృష్ణ శ్రీనివాస్,గంటా శ్రీనివాసరావు,గణబాబు, పంచ కర్ల రమేష్ బాబు, ఎం ఎల్ సి వేపాడ చిరంజీవి , వి.ఎమ్.ఆర్డి.ఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్, ఎన్ టి ఆర్ వైద్య సేవ చైర్మన్ సుధాకర్, విశాఖ జిల్లా టీడీపీ అధ్యక్షుడు, ఏపీ కార్పొరేటివ్ ఆయి ల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జీ
జీవీఎంసీ టీడీపీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాస్ తదితరులు సమావేశమయ్యారు. జీవీఎంసీ మేయర్ చేజిక్కించు కోవటం కోసం జరిగే ఎన్నిక పై చర్చించారు. ఎం పి, ఎమ్మెల్యే లు తమ అభిప్రాయాలను తెలియజేశారు. జీవీఎంసీ మేయర్ సాధించేందుకు అవసరమైన బలం ఉన్నందున అవిశ్వాసం నెగ్గేందుకు ఎన్నిక జరిగే రోజు తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు.

# స్వచ్ఛభారత్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి



**ములగాడ ,పెన్ పవర్, ఏప్రిల్ 13 :** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం విగ్రహాలు స్వచ్ఛభారత్ చేసి దీపాలు వెలిగించి నివాళులు అర్పించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంకు ముఖ్యఅతి థిగా రాష్ట్ర బిజెపి ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు గడ్డ విజయబాబు పోలిమేర శ్రీనివాసరావు గురుమూర్తి అధ్యక్షతన లోహాజరై స్వచ్ఛభార త్ దీపారాధన చేశారు, ఈ కార్యక్రమంలో మల్ల రవి గుత్తుల సతీషు, వాసు, గంగరాజు బిజెపి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# ఉచిత కోచింగ్ సెంటర్లో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

**తాళ్ళపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 13:** పైడిమెట్ట కమ్యూనిటీ హాల్లో ఇటీవల గెడ్డం గణేష్ ప్రారంభించిన ఆర్.ఆఆర్.బి ఉచిత కోచింగ్ సెంటర్లో శిక్షణ పొందుతున్న యువకులకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వారు రూ.5000 విలువ చేసే స్టడీ మెటీరియల్ అందజేయడం జరిగింది. ప్రతిరోజు రాత్రి 7 గంటల నుండి 9 గంటల వరకు జరిగే క్లాసులకు ఆసక్తి ఉన్నవాళ్లు హాజరు కావొచ్చని గణేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవత అధ్యక్షులు అంకెం సురేష్, రాజశేఖర్, హనుమంతరావు, జోడాల వెంకటేశ్వరరావు,
దున్నా దుర్గారావు, జెవి ప్రమోద్ కుమార్, దేవరపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్ల ఆదివారము పండుగ

**పెనుమంట్ర,పెన్ పవర్,ఏప్రిల్-13:** పెనుమంట్ర మండలం మల్లిపూడి గ్రామం లో పాస్టర్ కెప్టెన్ ఎమ్. కోటయ్య ఆధ్వర్యంలో మట్ల ఆదివారము పండుగ క్రైస్తవ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రక్షణ సైన్యం సంఘ పెద్దలు గృహసమితి స్త్రీలు, యవనస్థులు మరియు పిల్లలు అందరూ ఊరేగింపుగా "దావీదు కుమారునికి జయము, ప్రభువు పేరట వచ్చువాడు స్తుతింపబడునుగాక హెూసన్నా హెూసన్నా జయము. క్రీస్తు రాజుకు జయము అంటూ భక్తి శ్రద్ధలు తో యేసు క్రీస్తుని స్మారీస్తూ వాళ్ల భక్తిని చాటుకున్నారు.ఈ కార్యక్రమం లో సంఘ పెద్దలు కాపా ఇస్సాకు, రాపాక ప్రసాద్, తవిటిక ఏసు, ఈతకోట ఇశ్రాయేలు మరియు సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు గ్రామ గ్రామాన రాజ్యాంగ సృష్టి కర్త జయంతి వేడుకలు

కాజులూరు,పెన్‌పవర్,ఏప్రిల్13ఃమండల పరిధిలోని పలు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో భారత రాజ్యాంగ సృష్టి కర్త డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహంచనుంది. ఈనేపథ్యంలో మంత్రి సుభాష్ కాజులూరు అంబేడ్కర్ పెట్రోల్ బంకు సమీపంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించనున్నట్లు కాజులూరు ప్రచార కార్యదర్శి రెడ్డి సుబ్రహ్మణ్యం ఆదివారం మీడియాకు తెలియజేశారు.అలాగే గొల్లపాలెం గ్రామ సర్పంచ్ పోతురాజు ప్రసన్న మౌనిక ఆధ్వర్యంలో ధనలక్ష్మి పేటలో అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో టీడీపీ నాయకులు, డాక్టర్ చుండ్రు వీర్రాజు చౌదరి ముఖ్య అతిథిగా హాజరు కానున్నట్లు ఆమె తెలియజేశారు.కావును దళిత సోదరులు, అంబేడ్కరీయులు, డ్వాక్రా మహిళలు ఉద్యోగులు, సచివాలయం సిబ్బంది హాజరు కావాల్సిందిగా ఆమె పిలుపునిచ్చారు. అనంతరం గొల్లపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు గ్రామ సభ నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి కె.వి.రవిప్రసాద్ తెలియజేశారు

# పి.ఎ.సి.మెంబరుగా నియమించినందుకు చాలా సంతోషంగా ఉంది.





- వైసిపి అధికారంలోకి వచ్చేవరకు త్రికరణశుద్ధిగా నావంతు కృషి.
- వైయస్ జగన్మోహన్ రెడ్డికి మాజీ మంత్రి ముద్రగడ లేఖ.

**కిర్లంపూడి, పెన్ పవర్, ఏప్రిల్ 13:** వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేవరకు నా వంతు కృషి చేస్తానని మాజీమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అద్వజరీ కమిటీ మెంబర్ ముద్రగడ పద్మనాభం అన్నారు. రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో పొలిటికల్ అడ్వైజరీ కమిటీ మెంబరుగా నియమించడంతో ఆదివారం మాజీ ముఖ్యమంత్రి,రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ముద్రగడ పద్మనాభం కృతజ్ఞతలు తెలుపుతూ లేఖ రాశారు. ఎంతో అభిమానంతో, ప్రేమతో నన్ను పొలిటికల్ అడ్వైజరీ కమిటీలో మెంబరుగా నియమించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. తమరు ఎంతో నమ్మకంతో నా మీద పెట్టిన బాధ్యతను మీరు అధికారంలోకి వచ్చేవరకు త్రికరణశుద్ధిగా నా వంతు కృషిచేయడమే కాకుండా, శక్తి వంచన లేకుండా కష్టపడతానని, పేదవారికి మీరే ఆక్సిజన్ అని జగన్మోహన్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. ఈ దఫా తమరు అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి పీఠంపై ఎవరూ కన్నెత్తి చూడని విధంగా మీరు పరిపాలన పదికాలాలపాటు చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని మాజీ మంత్రి,పొలిటికల్ అడ్వైజర్ కమిటీ మెంబర్ ముద్రగడ పద్మనాభం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి లేఖలో వివరించారు. తన తండ్రి ముద్రగడ పద్మనాభంను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో పి.ఎ.సి, సభ్యులు నియమించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రత్తిపాడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడమే కాకుండా, సంతోషం వ్యక్తం చేశారు.

## కోటవురట్ల ప్రమాదంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి..

**పెన్ పవర్ మార్చి 13:**అనకాపల్లి జిల్లా కోటవురట్లలో బాణసంచా తయారీ కేంద్రంలో సంభవించిన అగ్నిప్రమాదంలో కార్మికులు మృతి చెందడంపై సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీ, హోంమంత్రి వంగలపూడి అనితతో ఫోన్‌లో మాట్లాడిన సీఎం చంద్రబాబు%ా% ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.

అగ్నిప్రమాదం జరిగిన సమయంలో ఫ్యాక్టరీలో ఎంతమంది కార్మికులు ఉన్నారు, వారి ప్రస్తుత పరిస్థితి ఏమిటి అని ఆయన ఆరా తీశారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటానని, వారు ధైర్యంగా ఉండాలని సీఎం అన్నారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేసి తిరిగి నివేదించాలని అధికారులను ఆదేశించారు.

బాధితులకు అండటా ఉంటాం : డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బాణాసంచా తయారీ కేంద్రంలో చోటు చేసుకున ప్రమాదంపై ఆంధ్ర ప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పందించారు. ప్రమాదంలో కార్మికులు దుర్మరణం పాలయ్యారని తెలిసి దిగ్భ్రాంతికి లోనయినట్టు తెలిపారు. మృతుల కుటుంబాలకు పవన్ కళ్యాణ్ ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలందించే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకొంటుందన్నారు. బాధిత కుటుంబాలను కూటమి ప్రభుత్వం ఆదుకొంటుందని తెలిపారు.

8కి చేరిన మృతుల సంఖ్య..

కోటవురట్లలోని బాణసంచా తయారీ కర్మాగారంలో జరిగిన ప్రమాదంలో మొదట ఐదుగురు కార్మికులు మరణించారని వార్తలు వచ్చాయి. తరువాత, మరో ముగ్గురు కార్మికులు కూడా ప్రాణాలు కోల్పోయారు. దీంతో మృతుల సంఖ్య 8కి చేరుకుంది. అగ్ని ప్రమాదంలో మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

బాధితులందరూ కాకినాడ జిల్లాలోని సామర్లకోట నివాసితులుగా గుర్తించారు. అగ్నిప్రమాదం జరిగిన సమయంలో ఫ్యాక్టరీలో మొత్తం 15 మంది కార్మికులు ఉన్నారు. మృతులను టాటాబాబు (50), గోవింద (45), రామలక్ష్మి (38), నిర్మల (36), పురం పాప (40), బాబు (40), బాబురావు (56), మనోహర్‌గా గుర్తించారు.

కాగా, అగ్ని ప్రమాదం ఘటనలో మృతుల కుటుంబాలకు కూటమి ప్రభుత్వం పరిహారం ప్రకటించింది. అగ్నిప్రమాదంలో మరణించిన వారికి ఒక్కొక్కరికీ రూ. 15లక్షలు చొప్పున బాధితుల కుటుంబాలకు పరిహారం అందించనున్నట్లు హోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు.

## స్వామి వారికి తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్న అన్నా లెజ్ నోవా

**పెన్ పవర్ మార్చి 13:**తిరుమల ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తనయుడు మార్క్ శంకర్ సింగపూర్ లో జరిగిన అగ్నిప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడటంతో శ్రీవారికి మొక్కులు చెల్లించేందుకు తిరుమలకు చేరుకున్నటువంటి పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా లెజ్ నోవా స్వామి వారికి తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

శ్రీవారి దర్శనార్థం ఈ సాయంత్రం తిరుమలకు చేరుకున్నటు వంటి అన్నా లేజ్ నోవా అతిథి గృహంలో కాసేపు విశ్రాంతి తీసుకున్న అనంతరం తిరుమల గాయత్రి సదనంలో టీటీడీ ఉద్యోగుల సమక్షంలో డిక్లరేషన్ పత్రాలపై సంతకం చేశారు..

తర్వాత నేరుగా వరాహస్వామి ఆలయం వద్దకు చేరుకొని వరాహస్వామి వారిని దర్శించుకొని..తర్వాత అక్కడి నుంచి నేరుగా తిరుమలలోని ప్రధాన కళ్యాణ కట్ట వద్దకు చేరుకుని స్వామి వారికి తలనీలాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

ఈ రాత్రికి తిరుమలలోనే బస్సు చేయనున్నటువంటి అన్నా లేజ్ నోవా రేపు ఉదయం శ్రీవారిని దర్శించుకోనున్నారు

# ఆనాటి జ్ఞాపకాలు మరువలేనివి.





**-అపూర్వ సమ్మేళన కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు.**

**కిర్లంపూడి, పెన్ పవర్, ఏప్రియల్ :** ఆనాటి జ్ఞాపకాలు మరువలేనివని మండల కేంద్రమైన కిర్లంపూడిలో ఉన్న శ్రీ కొక్కొండ రామ శేషగిరిరావు పంతులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. వారంతా చిన్ననాటి స్నేహితులు.ఒకేచోట చదువుకున్నారు.పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా,మరికొంత మంది వ్యాపారం,రాజకీయ ఇతర రంగాల్లో స్థిరపడ్డారు.పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు దాదాపు 15 సంవత్సరాల క్రితం 2009-2010 సంవత్సరంలో చదువుకున్న 10 వ తరగతి విద్యార్థులు ఆదివారం నిర్వహించిన అపూర్వ మేళన కార్యక్రమంలో కుటుంబ సమేతంగా కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి.వివిధ ప్రాంతాల్లో స్థిరపడిన వారందరూ ఆదివారం కలుసుకుని కుటుంబ సభ్యులను పరిచయం చేసుకుని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.నాడు తమకు విద్యాబుద్ధులు నేర్చిన గురువులను సాదరంగా ఆహ్వానించి పూర్వ విద్యార్థులు తమ వంతుగా గురువులను గౌరవించుకుని సత్కారాలతో కృతాజ్ఞాభివందనములు తెలియజేసారు.ఈ సందర్భంగా దాడి సూరిబాబు మాస్టరు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులకి శుభాకాంక్షలు తెలియచేస్తూ ఎంతో మందిని ఉన్నత స్థాయిలో నిలబెట్టిన కిర్లంపూడి ఉన్నత పాఠశాల ప్రాంగణంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు ఎంతైనా అవసరం ఉందన్నారు.ఉపాధ్యాయులు సుబ్బారావు,రామకృష్ణ మాస్టర్ మాట్లాడుతూ 15 సంవత్సరాల తరువాత కూడా మమ్మల్ని గుర్తించి సత్కారం చేసి గౌరవించిన విద్యార్థుల అందరికీ తమ ఆశీస్సులు అందించారు.మా ఆహ్వానాన్ని మన్నించి విచ్చేసిన విద్యాబుద్ధులు నేర్పిన గురువుల అందరికీ పూర్వ విద్యార్థుల తరపున మొల్లేటి సాంబశివ,విక్రమ్ తోపాటు పలువురు విద్యార్థులు పాదాభివందనాలు చేసారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అడపా రామకృష్ణ, వేణుగోపాలరావు,సుబ్బారావు రాజారావు,కోటేశ్వరరావు,సా యి భాష్యం,సుభాషిణి,శేష కుమారి, ఉమా మహేశ్వరి,పద్మ, ప్రకాశరావు,పెద్దిరాజు తదితరులని ఘనంగా సన్మానించారు.

## చిన్నారి తేజస్వినీకు మంత్రి సుభాష్ ఆర్థిక సహాయం



**కె.గంగవరం పెన్ పవర్ మార్చి 13:** తండ్రి లేని ఓ చిన్నారికి తాను అండగా ఉన్నా అంటూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందించి తన మంచి మనసును చాటుకున్నారు. వివరాల్లోకెళ్తే కె.గంగవరం మండలం పాతకోట గ్రామానికి చెందిన చిన్నారి తేజస్విని భీమవర్షిణి కు తండ్రి లేరు.ఆ చిన్నారి నానమ్మ తాతయ్యలే పెంచి పోషిస్తున్నారు. వారి ఆర్థిక పరిస్థితి కూడా సరిగా లేక ఇబ్బందులు పడుతున్న ఆ కుటుంబ పరిస్థితిని కూటమి నాయకులు మంత్రి సుభాష్ దృష్టికి తీసుకువచ్చారు.దీంతో తక్షణం స్పందించిన మంత్రి సుభాష్ ఆ చిన్నారిని బాగా చదివించి,చక్కగా చూసుకొని ప్రయోజకరాలుని చేయాలని సూచిస్తూ రూ. 20వేల ఆర్థిక సహాయం అందించారు.అందరూ ఉన్నా కనీసం పట్టించుకోని ఈ రోజుల్లో కష్టం తెలుసుకుని ఆ చిన్నారికి ఆర్థిక సహాయం చేసిన మంత్రి సుభాష్ సేవా నిరతిని పలువురు కొనియాడుతున్నారు.

## వక్ఫ్ బిల్లును వెనక్కి తీసుకోవాల్సిందే..సమైక్యతా శంఖారావం లో వక్తలు

**పెన్ పవర్ మార్చి 13:** భిన్న జాతులు, మతాలు, సంస్కృతులు ఉన్న మన దేశంలో ఐక్యంగా ఉన్న ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించి తన పబ్బం గడుపుకుంటున్న పాలక భాజపా ప్రభుత్వానికి కాలంచెల్లె రోజులు దగ్గర పడ్డాయని చరిత్రలో హిట్లర్ కు పట్టిన గతే పడుతుందని, పలువురు వక్తలు హెచ్చరించారు. పార్లమెంట్ లో ఏకపక్షంగా ఆమోదించిన వక్ఫ్ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

మత సామరస్యం కోరుతూ సొసైటీ ఫర్ కమ్యునల్ హార్మని జాతీయ కమిటీ ఆధ్వర్యంలో విజయవాడలోని స్థానిక సిద్ధార్థ అకాడెమీ ఆడిటోరియం లో సమైక్యతా శంఖారావం సదస్సు నిర్వహించారు. రాజ్యసభలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు ఇమ్రాన్ ప్రతాప్ ఖదీ, సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్, తో పాటు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు అజీజ్ పాషా, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తులసి రెడ్డి, హార్మనీ జాతీయ ఉపాధ్యక్షులు కే విజయరావు, యూపి మాజీ మంత్రి మొయిద్ అహ్మద్ రైతు ఉద్యమ నేత వడ్డే శోభనాద్రిస్వరరావు , సీనియర్ జర్నలిస్టు ఆనంద్ వర్ధన్ తదితరులు వక్తలు గా పాల్గొన్నారు.

తొలుత మహాత్మాగాంధీ జ్యోతిరావు పులే, బి ఆర్ అంబేద్కర్, మౌలానా అబుల్ కలామ్ చిత్ర పటాలకు పూలదండలతో నివాళులు అర్పించారు. సమైక్యతా శంఖారావం సూచికగా అభివాదం చేశారు.

అనంతరం ఇమ్రాన్ ప్రసంగిస్తూ వక్ఫ్ బిల్లు ఆమోదించి పార్లమెంట్ లో మోడీ అమిత్ షా లు చీకటి చట్టాన్ని చేశారని, గతంలో ఇలాగే పెద్ద నోట్ల రద్దు, జి ఎస్ టి, కార్పొరేట్ లకు ప్రయోజనం చేకూరే అనేక చట్టాలు తెచ్చారని అన్నారు. నిరుద్యోగ సమస్య, మహిళా సాధికారత, రైతుల సంక్షేమం ప్రక్కన పెట్టి ప్రజల విశ్వాసాలను ఆసరాగా చేసుకుని హిందూ ముస్లిం, క్రైస్తవ మతాల మధ్య చిచ్చు పెడుతూ ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

సుప్రీం కోర్టు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ మాట్లాడుతూ కార్పొరేట్ మీడియాను స్వంత చానల్స్ ను ఉపయోగించి భాజపా ఆరెస్సెస్ లు తన పబ్బమ్ గడుపుకుంటూ ఉన్నారని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రగతిశీల భావాలు సామాజిక దృక్పథం మత సామరస్యం కోరుకునే ప్రతి ఒక్కరూ తమ సమాచార ప్రసార మాధ్యమాల్లో ముందు భాగాన ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు.

సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ రాజ్యసభ సభ్యుడు అజీజ్ పాషా , సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వాన్ని అడ్డం పెట్టుకుని ఉప ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న పవన్ కళ్యాణ్ ఇటీవలి కాలంలో మతాల మధ్య ప్రజల మధ్య రెచ్చగొట్టే ఉపన్యాసాలు చేస్తూ ఉన్నారని ఎద్దేవా చేశారు. విద్యా వైద్యం నిరుద్యోగం, అధిక ధరలు వంటి అనేక సమస్యలు వెంటాడుతూ ఉంటే అవేమీ పట్టకుండా మోడీ పాలన ఒక విధంగా ట్రంప్ పాలన ను తలపిస్తూదన్నారు.

# పసలకు ప్రముఖుల నివాళి





**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్ 13:** స్వాతంత్ర్య సమరయోధురాలు పసల కృష్ణభారతికి పలువురు ప్రముఖులు ఘన నివాళులర్పించారు. పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ నాగరాణి, నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, విజయనగరం ఎంపీ కలిసేట్టి అప్పలనాయుడు, మాజీ ఎమ్మెల్యే పసల కనక సుందర్రావు, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి, పలువురు టిడిపి బిజెపి నాయకులు, కార్యకర్తలు కృష్ణ భారతి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆమె స్వాతంత్ర్య పోరాటంలో చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

## ఇళ్ల స్థలాలు ఇవ్వాలని
## 17న సచివాలయాల ముట్టడి : మండల నాగేశ్వరరావు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్,ఏప్రియల్ 13:**ఇళ్ల స్థలాలపై ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17న ఇళ్ల స్థలాల సాధన కమిటీల ఆధ్వర్యంలో పట్టణంలోని సచివాలయాలను ముట్టడిస్తామని సిపిఐ పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు హెచ్చరిం చారు. సిపిఐ ఆధ్వర్యంలో ఆదివారం ఇళు లేని నిరు పేదలతో పట్టణంలోని 4వ వార్డులో ఇళ్ల స్థలాల సాధన కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల నాగేశ్వరరావు మాట్లాడుతూ పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇస్తామని ఎన్నికల్లో కూటమి నాయకులు ఇచ్చిన హామీలను ఎప్పుడు నెరవేరుస్తారని ప్రశ్నించారు. ఇళ్ల స్థలాలివ్వని పక్షంలో ఇళ్ల స్థలాల సాధన కమిటీల ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్మిస్తామని ఆయన హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది నెలలు దాటిందని ఇళ్ల స్థలాల హామీ హామీ ఏమైందని ప్రశ్నించారు. గత ఐదు నెలలుగా సచివాలయాల్లో ఇళ్ల స్థలాలపై దరఖాస్తులు ఇచ్చామని ఇప్పుడు ఇళ్ల స్థలాల సాధన కమిటీలను వార్డుల్లో ఏర్పాటు చేసి పోరుబాట సాగిస్తామన్నారు. ఇంటి నిర్మాణానికి కూటమి ఇస్తానన్న నాలుగు లక్షలు చాలవని ఐదు లక్షలు ఇవ్వాలని దీనికై దశలవారీగా ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. 4వ వార్డు ఇళ్ళ స్థలాల సాధన కమిటీ అధ్యక్షురాలిగా దుర్గాభవాని, కార్యదర్శిగా కే.రాణి, మరో ఎనిమిది మందితో కమిటీని ఏర్పాటు చేశారు. సచివాలయాల ముట్టడి కార్యక్రమా నికి సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కలిశెట్టి వెంకటరావు, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి సికిలే పుష్పకుమారి పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య అధ్యక్ష , కార్యదర్శులు వడ్డాది మేరీ, నాగరాజు నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## యమ్ యల్ ఏ గా మీ పని తీరు శబాష్ అంటున్న చింతలపూడినియోజకవర్గ ప్రజానీకం





**కామవరపుకోట, పెన్ పవర్, ఏప్రిల్:13:**ఏలూరు జిల్లా చింతలపూడి శాసన సభ్యులు ఏలూరు నుంచి జంగారెడ్డిగూడెం వెళ్తూ మార్గ మధ్యలో ఆడమిల్లి లో జంగారెడ్డిగూడెం వైపు వెళ్తున్న ఏపీఎస్ఆర్ టి సి బస్సు లో కామవరపుకోట బస్టాండ్ వరకు ప్రయాణం చేస్తూ ప్రయాణికులతో చిట్ చాట్ చేస్తూ కూటమి ప్రభుత్వం పనితీరు గురించి, ఎమ్మెల్యే గా ఆయన పనితీరు గురించి అడిగి తెల్సుకున్నారు, అందరూ ఇది మంచి ప్రభుత్వం - ఇది మన ప్రభుత్వం అని కితాబు ఇచ్చారు, ఎమ్మెల్యే గా మీ పనితీరు శభాష్ అని అందరూ మెచ్చుకున్నారు, ఏదైనా సమస్య ఉంటే ఆఫీస్ కి ఎప్పుడైనా వచ్చి నన్ను కలవచ్చు అని తెలియజేసారు.

## క్రీడాకారులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి





తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్ 13:క్రీడాకారులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కోరారు. ప్రతిభ ఉన్న క్రీడాకారులు పుట్టిన చోటే ఉండిపోకుండదని వారి ప్రతిభకు సానపెట్టే విధంగా క్రికెట్ లీగ్స్ నిర్వహించి వారిని ఉన్నత శిఖరాలకు ప్రోత్సహించాలని కోరారు. అందుకు తాను ముందుంటా నని ఎమ్మెల్యే అన్నారు. తాడేపల్లిగూడెంలో గత 13 రోజులుగా నిర్వహిస్తున్న బొలిశెట్టి క్రికెట్ లీగ్ గవర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత చదువుకే పరిమితం కాకుండా క్రీడల పట్ల కూడా ఆసక్తి చూపించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు . అదేవిధంగా బొలిశెట్టి క్రికెట్ లీగ్ నిర్వాహకులతో పాటు గొర్రెల లక్ష్మీనారాయణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కూడా క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించడం జరుగుతుందని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో తాడేపల్లిగూడెంలో క్రికెట్ స్టేడియం వచ్చే ఏడాదిలోగా పూర్తి చేస్తామన్నారు. వాటి ద్వారా రాష్ట్రస్థాయి లీగ్లు కూడా నిర్వహించే విధంగా ప్రణాళికలు రూపొందించి తాడేపల్లిగూడెం పశ్చిమ గోదావరి జిల్లా క్రీడాకారు లను ప్రోత్సహించే విధంగా క్రీడలు నిర్వహించే ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతిభగల క్రీడాకారులకు అవసరమైతే తానే స్వయంగా స్పాన్సర్స్ చేస్తామని హామీ ఇచ్చారు. 13 రోజులపాటు 44 టీములు పోటీ పోటీగా మ్యాచ్లో తలపడి క్రికెట్ లీగ్ లో ఫైనల్ కు చేరిన పండు లైన్స్ అజయ్ ఎలెవెన్స్ టీం సభ్యులను బొలిశెట్టి అభినం దించారు. బొలిశెట్టి క్రికెట్ లీగ్ నిర్వాహకులు రాజేష్ మాట్లాడుతూ బీసీఎల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం లో చిన్న, కరీం, సలాం వారి మిత్ర బృందం ఎంతగానో కష్టపడ్డారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వర్తనపల్లి కాశి, పుల్లా బాబి, అడపా ప్రసాద్, మద్దాల మణికుమార్, నీలపాల దినేష్, బైనపాలెపు ముఖేష్, గట్టెం నాని, దాగరపు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## అసత్య ప్రచారాలతో మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్రలు చేస్తున్న వైసీపీ

- శాసనసభ్యులు వనమాడి కొండబాబు




కాకినాడ. పెన్ పవర్ ఏప్రిల్ 13 :ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది ప్రజలు మనోభావాలు దెబ్బతీసేలా టీటీడీపై వైసిపి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ గోమరణాలపై తప్పుడు ప్రచారాలు చేస్తూ మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు విమర్శించారు. కొండబాబు మాట్లాడుతూ

టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తిరుపతి దేవస్థానం పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని, గోశాలలో ఆవులను చంపేస్తున్నారనీ తప్పుడు ప్రచారం చేస్తూ హిందూ మనోభావాలు దెబ్బతీసేలా కుట్రలు పన్నుతున్నారని, గోసాలలో ఆవులు చనిపోయాయంటూ కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తి అవాస్తవమని, వృద్ధాప్యం మరియు ఇతర వ్యాధులతో కొన్ని ఆవులు మృత్యువాత పడడం జరిగితే, వాటిని కూడా వైసీపీ పార్టీ నాయకులు రాజకీయం చేస్తున్నారని, గోసంరక్షణ గోసాలపై టీటీడీ దేవస్థానం ప్రత్యేక దృష్టి సారించి గోవుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గోసాలను సందర్శించిన భక్తుల సైతం సంతృప్తి వ్యక్తం చేస్తుంటే పరిశుభ్రత లేదంటూ భూమన కరుణాకర్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని, గత వైసిపి ప్రభుత్వ హయాంలో తిరుపతి లడ్డు ప్రసాదా న్ని కూడా కల్తీ చేసి భక్తుల మనోభావాలు దెబ్బతీసారని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత తిరుమల లడ్డు ప్రసాదం నాణ్యత పెంచడం జరిగిందని, అవినీతి అక్రమాలతో టీటీడీ ఖజానాని దారి మళ్లించి, ప్లాస్మా టీవీలు కుంభకోణం, తాళిబొట్ల కుంభకోణం,దాలర్ల మాయం వంటి దుశ్చర్యలకు పాల్పడిన కరుణాకర్ రెడ్డి వ్యాఖ్యలు చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉన్నాయిని, మత విద్వేషాలు రెచ్చగొట్టి టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేలా అసత్య ఆరోపణలు చేస్తున్న భూమన కరుణాకర్ రెడ్డిపై తగు చర్యలు తీసుకోవాలని కొండబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తలాటం నాని, పసుపులేటి వెంకటేశ్వరరావు,చెన్నంశెట్టి గోవిందరాజులు, జొన్నాడ వెంకటరమణ, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

# చింతలపూడి పాత బస్టాండ్ పెట్రోల్ బంక్ ఎదురుగా గల మొహిద్దీన్ కుంట కు ఆక్రమణదారుల నుండి విముక్తి కలిగేనా



చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:13: చింతలపూడి లో మంచినీటి చెరువుగా పేరుగాంచిన మొహిద్దీన్ కుంట పదహారు ఎకరాల విస్తీర్ణం లో అప్పటి గ్రామ పంచాయతీ వారి పర్యవేక్షణలో పూర్తి భద్రత తో ఇరువురు కాపలాదారులు రాత్రి పగలు పహారా కాసేవారు. కారణం ఏ విధమయిన ఆక్రమణలు కానీ అపరిశుభ్రతకు కానీ తావు లేకుండా ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం లో మంచి నీరు దొరికేటట్లు చర్యలు తీసుకొనేవారు. కానీ రాను రాను కాపలాదారులను తొలగించారు. చెరువు పై పంచాయతీ పర్యవేక్షణ కోల్పోవటం తో ఆక్రమణ దారులు దీనిపై కన్నువేసి లక్షల రూపాయల వ్యాపారానికి తెర తీశారు,భవనాలు నిర్మించి లక్షల రూపాయలకు అమ్ముకుంటున్నారని నగరంలో చర్చ జరుగుతుంది అంటే భూ దందా ఏ మేరకు జరుగుతుందో ఆలోచనకే అందని విషయం. తాజాగా చెరువును శుభ్రపరచి మంచి పార్కు ను ప్రజలకు అందించాలని యోచనతో కేంద్ర ప్రభుత్వ నిధులతో 35లక్షల వ్యయంతో అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు తెలుస్తుంది. అసలు చెరువు విస్తీర్ణం ప్రస్తుత విస్తీర్ణం సర్వే చేయాలని, ఆక్రమణ లు తొలగించి పూర్తి నిడివి గల విశాలమైన విస్తీర్ణం లో మంచి పార్కును ఏర్పాటు చేయాలని చింతలపూడి నగర ప్రజలు కోరుతున్నారు.ప్రభుత్వం ,ప్రభుత్వం చే నిర్ణయించబడిన కాంట్రాక్టర్లు అభివృద్ధి పని తూ తూ మంత్రంగా కాకుండా నిబద్ధతతో కూడిన క్వాలిటీ పార్కును అందించగలరని చింతలపూడి పట్టణ ప్రజల ఆకాంక్ష.

## సంపద కేంద్రానికి తాళం వేసి... చెత్తంతా రోడ్లపైనే పోస్తున్నారు






**ఘన వ్యర్థాల నిర్వహణపై మండలాలు వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శులకు,క్లాప్ మిత్రలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ సిబ్బంది పనితీరులో మార్పు కనిపించడం లేదు. సేకరించిన తడి పొడి చెత్తను చేర్చే సంపద కేంద్రానికి తాళం వేసి, చెత్తను రహదారులు వెంబడి పోసి నిప్పంటించి పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నా పర్యవేక్షణాధికారులు చోద్యం చూస్తున్నారు**

ఏలూరు పెన్ పవర్ ఏప్రిల్ 13 : దెందులూరు నియోజకవర్గం దెందులూరు మండలం దాసపాడు గ్రామంలో సంపద కేంద్రానికి నెలల తరబడి తాళం వేలాడుతుంది. గ్రామంలో ఇళ్ల నుండి సేకరించిన చెత్తను ఘనవ్యర్థాలను వేరుచేసి సంపద సృష్టించి గ్రామపంచాయతీకి ఆర్థిక పరిపుష్టి కల్పించాలన్న సంకల్పానికి తూట్లు పొడుస్తున్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది ఈ సంపద కేంద్రం వైపు దృష్టి సారించకపోవడంతో కేంద్రంలో వర్మి కంపోస్ట్ తయారు చేయాల్సిన తొట్టెలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. సంపద కేంద్రానికి రంగులు పూసి అలంకారప్రాయంగా ఉంది తప్ప, గ్రామంలో ఘన వ్యర్థాల నిర్వహణ, వర్మి కంపోస్ట్ తయారీ వంటి చర్యలకు గ్రామపంచాయతీ సిబ్బంది ఉపక్రమించడం లేదని రహదారి వెంబడి ప్రయాణించే వాహనదారులు, పాద చా రులు దుర్వాసనతో అవస్థలు పడుతున్నామని వాపోతున్నారు. పర్యవేక్షణ అధికారులు చర్యలు తీసుకుని సేకరించిన చెత్తను సంపద కేంద్రానికి చేరేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# భక్తిశ్రద్ధలతో మట్టలాదివారం





తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్ 13:మట్టల ఆదివారం సందర్భంగా క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. క్రైస్తవులు 40 రోజులపాటు ఉపవాస ప్రార్థనలు చేస్తారు. ఈ మేరకు ఆదివారం ఆయా చర్చిల వద్దకు ఈతమట్టలు, ఖర్జూరపు మట్టలు అలంకరించి ప్రార్థనలకు హాజరయ్యారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం పెంటపాడు, తాడేపల్లిగూడెం పట్టణం, రూరల్ గ్రామాల్లోని వివిధ చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కొన్ని గ్రామాల్లో పట్నాల్లో వీధులు వెంబడి మట్టలు పట్టుకొని హోసన్న జయము అంటూ పాటలు పాడుతూ ఊరేగింపు నిర్వహించారు. ఈ మేరకు తాడేపల్లిగూడెం లూథరన్ చర్చి పాస్టర్ రెవరెండ్ ఫీనిహాస్, రెవరెండ్ రత్నాకర్ ఆధ్వర్యంలో సంఘ పెద్దలు పిసిసి,ఎల్సిసి, డెలిగేట్స్ సంఘస్తులు రైల్వే స్టేషన్, టాక్సీ స్టాండ్, తాలూకా ఆఫీస్ సెంటర్ మీదుగా ఊరేగింపు నిర్వహించారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలకు కంబాల 20,000 వేలు ఆర్థిక సాయం



గోకవరం ,పెన్ పవర్,ఏప్రిల్ 13: గోకవరం బంగాలిపేటలో అంబేద్కర్ జయంతి వేడుకలకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు 20 వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. బంగాలిపేటకు చెందిన దళిత పెద్దలు, యువత తమ పేటలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని, అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించుకుంటామని, ఇందుకు సహకారం అందించాలని గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయానికి వచ్చి కంబాల శ్రీనివాసరావుని కోరారు. తక్షణమే స్పందించిన ఆయన అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే అంబేద్కర్ జయంతి వేడుకలకు 20,000 వేల రూపాయలు నగదును శనివారం రాత్రి వారికి అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, జాతీయ కార్యవర్గ సభ్యులు ఎమ్మెల్సీ సోము వీర్రాజు ఆదేశాల మేరకు అంబేద్కర్ జయంతి వేడుకలు వాడ వాడల ఘనంగా నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనిలో భాగంగా ఆదివారం గ్రామాల్లోని అంబేద్కర్ విగ్రహాలను శుభ్రం చేసి, అక్కడ దీపాలు వెలిగించి, సోమవారం అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహిస్తామని తెలిపారు. దళితులకు ఏ కష్టం, ఏ సహాయం కావలసి వచ్చిన వారిని ఆదుకోవడానికి ఎల్లప్పుడు ముందుంటానన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, మేపెళ్ల సుబ్బారావు, వరసాల రవి, మండపాటి సతీష్, కేబుల్ రాజు, పిల్లి హర్ష తదితరులు పాల్గొన్నారు

## ఏలూరు రేంజ్ డిఐజి ని మర్యాద పూర్వకంగా కలిసిన చింతలపూడి యమ్ యల్ ఏ మరియు ముఖ్య నాయకులు





చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:13:ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ మరియు నియోజవర్గ ముఖ్య నాయకులు ఏలూరు రేంజ్ డిఐజి జీవీజీ అశోక్ కుమార్ ను ఆదివారం ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. చింతలపూడి నియోజక వర్గంలో శాంతిభద్రతలపై డి ఐ జి తో చర్చించారు. ట్రాఫిక్ సమస్యలు లా అండ్ ఆర్డర్ తదితర విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు,

ఈ కార్యక్రమం లో చింతలపూడి మాజీ ఏఎంసీ చైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి, ప్రగడవరం మాజీ ఎంపీటీసీ కనమతరెడ్డి రెడ్డి రాజారెడ్డి,సీనియర్ నాయకులు పరిమి సత్తిపండు, పెదబాబు గరిమెళ్ళ చలపతి,మరియు చిట్టూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నాటు సారాయి స్థావరాలపై మెరుపు దాడులు



చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:13:ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ %ఒ% ఎక్సైజ్ ఏలూరు, శ్రీయత మేడం మరియు డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ %ఒ% ఎక్సైజ్ ఆఫీసర్ (డిపిఈఓ) , ఏలూరు జిల్లా, ఏ .ఆవులయ్య , వారి ఆదేశాలు ప్రకారము నవోదయం 2.0 కార్యక్రమం లో భాగంగా చింతలపూడి ప్రొహిబిషన్ %ఒ% ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో టి.నర్సాపురం మండలం కృష్ణాపురం గ్రామము లో నాటు సారాయి స్థావరాలు పై, దాడులు నిర్వహించగా లవుడియా శ్రీను, అను వ్యక్తి కు సంబంధించిన ఒక ప్లాస్టిక్ డ్రమ్ము లో ఉన్న వంద లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి,ఆరు లీటర్ల నాటు సారాయి ను స్వాధీన పరచుకొని అతని పై కేసు నమోదు చేయడమైనది , టి.నర్సాపురం మండలం మక్కినవారి గూడెం పంచాయతీ ,గవర్లపేట గ్రామం కు చెందిన నీలకంఠం అను వ్యక్తి బెల్లం సరఫరా చేయుచున్నాడని విచరణ లో తెలిసి అతని పై పరారీ కేసు నమోదు చేయడమైనది, ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహా రావు, మరియు సిబ్బంది పాల్గొన్నారు అని ఎక్సైజ్ సి.ఐ. పి.అశోక్ తెలిపినారు.

# అర్ధరాత్రి అడుగు తీసి అడుగు వేసేది ఎలా...!

**-వీధి దీపాల ఏర్పాటు లో గత వైకాపా పాలకుల నిర్లక్ష్యం**



**ఏలూరు పెన్ పవర్ ఏప్రిల్ 13 :** గత వైకాపా పాలనలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించకుండా మభ్యపెట్టారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కోట్ల రూపాయలు ఖర్చు చేశామని నాటి నేతలు గొప్పలు చెప్పారు. కనీస వసతులకు నిధులు కేటాయించకపోవడంతో ప్రజలు క్షేత్రస్థాయిలో నానా అవస్థలు పడుతున్నారు.

దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం అప్పన్న వీడు గ్రామ పంచాయతీ పరిధిలోని ఎం ఆర్ సి కాలనీలో 400 మంది నివసిస్తున్నారు. ఈ కాలనీలో ప్రజలు రాకపోకలు నిర్వహించేందుకు విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయలేదు. రాత్రి సమయంలో రాకపోకలు నిర్వహించడానికి కాలనీ ప్రజలు అవస్థలు ఎదుర్కొంటున్నారు. విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయమని స్థానికులు గతంలో వైకాపా నేతలకు, అప్పటి అధికారులకు అనేకసార్లు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో తాగునీటి సమస్యలు వెంటాడుతున్నాయి. కాలనీలో కొళాయి కనెక్షన్లు, కనీసం చేసి పంపులు కూడా ఏర్పాటు చేయకపోవడంతో తాగు నీటి కోసం వాహనాలపై కిలోమీటర్ దూరంలో ఉన్న ప్రైవేటు మంచినీటి కేంద్రాలను ఆశ్రయించాల్సి వస్తుందని వ్యాఖ్యానిస్తున్నారు. కాలనీలో ఎక్కడ చూసినా మట్టిరోడ్లే దర్శనమిస్తున్నాయి. వర్షాకాలంలో మట్టి రహదారులు బురదమయంగా మారి ఇక్కట్లకు గురవుతున్నామని, గ్రామపంచాయతీ పరిధిలోని పలు వీధులు నేటికీ సిసి రహదారులకు నోచుకోలేదు. కాలనీలు ఏర్పడి ఏళ్లు గడుస్తున్న కొన్ని వీధులలో మాత్రమే సీసీ రహదారులు వేసి, మిగిలిన చోట విస్మరించారు. కూటమి ప్రభుత్వంలోనైనా తమ సమస్యలకు పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## తాగుడుకు వ్యతిరేకంగా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నవోదయం 2.0 కార్యక్రమం




**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 13 :**కాకినాడ రూరల్ మండలం వాకల పూడిలో కాకినాడ ఎక్సైజ్, ప్రొహిబిషన్ అధికారులచే మద్యం త్రాగుడుకు వ్యతిరేకంగా అవగాహన సదస్సు అనంతరము ర్యాలీ నిర్వహించారు. స్థానిక యాదవ పేట కమ్యూనిటీ హాల్ నందు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ వద్ద మద్యం తాగడం వల్ల వచ్చే దుష్పరిణామాల పై ఏర్పాటు చేసిన కేర్ జిల్లా కమిటీ , కాకినాడ స్థానిక కమిటీ ఆధ్వర్యంలో, తక్కువ కాలంలో ఆరోగ్యంపై ఎక్కువ ప్రభావాలు చూపించే మద్యం తాగడంపై అవగాహన కార్యక్రమం ,ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మద్యం తాగడం వల్ల వచ్చే దుష్పరిణామాలు పై అవగాహన కల్పించారు .మరియు డిఎడిక్షన్ సెంటర్, నవోదయ వారు నాటుసారా నిర్మూలన కార్యక్రమంను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో చేయూత ఎన్జీవో నాయకులు,వాకలపూడి గ్రామ పెద్దలుతో పాటుగా కాకినాడ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ వై చైతన్య మురళి, డిస్ట్రిక్ట్ ఆఫీసర్ ఎం కృష్ణకుమారి, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ జయ మౌనిక, ఇన్స్పెక్టర్లు రామ్మోహన్రావు, నిరంజన్ రావు, ఎస్సై కుమార్, మోహన్రావు తదితరులు పాల్గొన్నారు

## ఆనందోత్సాహాల మధ్య రవీంద్ర భారతి స్కూల్‌లో కిడ్స్ కాన్వొకేషన్




**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 13 :** స్థానిక జగన్నాధపురం రవీంద్ర భారతి స్కూల్‌లో కిడ్స్ కాన్వొకేషన్ వేడుకలు ఆద్యంతం ఆహ్లాదకర వాతావరణం లో చిన్నారుల ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు.నర్సరీ,ఎల్ కె జి, యూకెజి విద్యార్థుల సాంప్రదాయ దుస్తులు ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డిపిఆర్ఓ రత్నకుమారి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. విద్యారంగం అభివృద్ధిలో చిన్నారుల ప్రాథమిక విద్యకు జగన్నాధపురం రవీంద్ర భారతీ స్కూల్ మూల స్థంభంగా నిలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు,పాటలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నారు. తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై తమ పిల్లల ప్రతిభను చూసి ఆనందం వ్యక్తం చేశారు. స్కూల్ ప్రిన్సిపాల్ అరుణ్ కుమార్ ముఖ్య అతిథికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, పిల్లల భవిష్యత్తు కోసం మరింత నాణ్యతతో కూడిన విద్య అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్, సీ జి ఎం వసంత, ఏజీ ఎమ్ బి. వేంకట రామ లింగేశ్వర్, డి ఐ ఉత్తమ్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

# పైన పటారం.. లోన లొటారం





**ఏలూరు పెన్ పవర్ ఏప్రిల్ 13 :** భీమడోలు మండలం ఆగడాల లంక సంపద కేంద్రం ఆధునీకరణ పనుల్లో అవినీతి కంపు కొడుతోంది. 15వ ఆర్థిక సంఘం నిధులతో సుమారు 50 వరకు వర్మీ కంపోస్ట్ ఎరువు తయారు చేయడానికి కేంద్రంలో షెడ్లు నిర్మించారు. సంపద కేంద్రం ఆవరణలో తడి పొడి చెత్తను నిల్వ చేయడానికి సుమారు 15 వరకు తొట్టెలను నిర్మించారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో సంపద కేంద్రాలను నిర్లక్ష్యం చేసింది. దీంతో తెలుగుదేశం ప్రభుత్వం రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన సంపద కేంద్రాలు ఉపయోగంలో లేకుండా పోయాయి. కొన్నిచోట్ల శిథిలావస్థకు చేరాయి.

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఆర్థిక సంఘం నిధులను సంపద కేంద్రాలను ఆధునికరించేందుకు, సైట్ లెవెలింగ్ పనులు, సంపద కేంద్రాలకు గ్రీన్ వాహనాలను స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా చెత్త సేకరణ రిక్షాలను సమకూర్చింది. పనులకు సంబంధించిన ఎస్టిమేషన్లపై సంబంధిత శాఖల అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఆర్థిక సంఘం నిధులు తూట్లు పడ్డాయి.

### రిపేర్లు, నిర్వహణ

గత వైసిపి పాలనలో ఏళ్ల నుంచి సేకరించిన చెత్తను ఏనాడు సంపద కేంద్రాలకు తరలించలేదు. రోడ్లపై పోసి తగులు పెట్టేవారు. గ్రీన్ వెహికల్స్ రిపేర్లు, సర్వీసింగ్ పేరిట ఆగడాలంక పంచాయతీలో గత ఏడాది ఏప్రిల్ 16, నవంబర్ 24న, రూ. 26,921, దీనివల్ల బ్యాటరీ రిపేర్లకు రూ.77 వేల 840, ఈ ఏడాది మార్చి 23న రూ. 24 వేల 895, మార్చి 23న రూ.1 లక్ష 10 వేల 904, బిల్లులు 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి చెల్లింపులు జరిగాయి.

### సైట్ లెవెలింగ్ పనులు:

సంపద కేంద్రం సైట్ లివిలింగ్ పని అంచనాలలో అవకతవకలు జరిగాయి అన్న ఆరోపణలు వెలువడ్డాయి. గత ఏడాది డిసెంబర్ 3న సంపద కేంద్రం సైట్ లెవెలింగ్ పనులకు రు. 2 లక్షల అంచనాలతో పనులు చేశారు. ఈ పనులకు వాడిన గ్రావెల్ కు, అంచనాల్లో పేర్కొన్న పరిమాణానికి వ్యత్యాసం ఉన్నప్పటికీ పర్యవేక్షణ అధికారులు పర్యవేక్షణ లేకుండానే గుద్దేదారులకు బిల్లులు చెల్లించారనే ఆరోపణలు ఉన్నాయి.

### కమిషన్ ముట్టజెప్పితేనే

15వ ఆర్థిక సంఘం నిధుల అభివృద్ధి పనుల్లో సంబంధిత విభాగాల అధికారులకు కమిషన్ ముట్టజెప్పనిదే అంచనాలు రూపొందించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాస్తవ అంచనాలకు 10 శాతం, అదనంగా అంచనాలు మార్చి ఎక్కువ మొత్తానికి అంచనాలు రూపొందించాలంటే ఒక రేటు నిర్ణయించి పనులకు సంబంధించిన శాఖల అధికారులు అక్రమాలకు పాల్పడుతున్నారు. వాస్తవంగా చేసిన అత్యవసర పనులకు యం బుక్ రికార్డు చేయాలంటే ఆయా కార్యదర్శులు ఆయా విభాగాల చుట్టూ తిరగాల్సిందే.



## ఇంటర్మీడియట్ - 2025 ఫలితాలలో ఆదిత్య జయకేతనం

**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 13:**ఏపీ. ఇంటర్ బోర్డ్ ప్రకటించిన ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఆదిత్య జూనియర్ కాలేజ్ విద్యార్థులు అద్భుత ఫలితాలతో పాటు అత్యధిక శాతం ఉత్తీర్ణతను సాధించారు.

జూనియర్ ఇంటర్ లో ఎంపిసి విభాగంలో వై. ప్రసన్నాంబిక, బి. లక్ష్మి సంజన, కె. బాల వెంకటేశ్వర రావు, తాడి మాధవి 470 మార్కులకుగాను 466 మార్కులు నలుగురు విద్యార్థులు సాధించి రాష్ట్రంలో అత్యుత్తమ స్థానాన్ని దక్కించుకొన్నారు. అదే విధంగా 465 మార్కులు 16 మంది విద్యార్థులు సాధించారు.బైపీసీ విభాగంలో టి. సాహితి, బి. అనిత, 440 మార్కులకుగాను 435 మార్కులు సాధించారు. అదేవిధంగా 434 మార్కులు ఒకరు, 433 మార్కులు ఇద్దరు, 432 మార్కులు ఎనిమిది మంది విద్యార్థులు సాధించారు.

ఎంఈసి విభాగంలో పి. వెన్నెల 500 మార్కులకుగాను 491 మార్కులు ఒకరు, 490 మార్కులు నలుగురు, 489 మార్కులు ఒకరు విద్యార్థులు సాధించారు.

సీనియర్ ఇంటర్ లో ఎంపిసి విభాగంలో ఎన్. సవిత 1000 మార్కులకుగాను 992 మార్కులు, షేక్ అసిన్,కె. యాస్మిన్ షేక్ 1000 మార్కులకుగాను 991 మార్కులు సాధించి రాష్ట్రంలో అత్యుత్తమ స్థానాన్ని దక్కించుకున్నారు. అదే విధంగా 990 మార్కులు నలుగురు, 989 మార్కులు ఏడుగురు, 988 మార్కులను ముగ్గురు విద్యార్థులు సాధించారు.బైపీసీ విభాగంలో టి.వై. ప్రియ, పి.బి.వి.ఎల్. సుహృధి 1000 మార్కులకుగాను 989 మార్కులు ఇద్దరు విద్యార్థులు సాధించారు. అదేవిధంగా, 988 మార్కులు ఒకరు, 987 మార్కులు ఇద్దరు, 986 మార్కులు ఒకరు, 985 మార్కులు ఒకరు సాధించారు.ఎంఈసి విభాగంలో ఎన్. ఎన్. దుర్గ చంద్రిక 1000 మార్కులకుగాను 980 మార్కులు సాధించారు. ఎమ్.డి. త్రిపుర నాగశ్రీ 976 మార్కులు, 974 మార్కులు ఒకరు సాధించారు.ఈ విజయాలు ఆదిత్య విద్యాపటిమను మరొక్కసారి ఋజువుచేసాయి.ఇంటర్ ఫలితాలలో మనవిజయాన్ని సాధించిన విద్యార్థులకు ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ ఎన్. శేషారెడ్డి అభినందనలందజేసారు. విజేతలు విద్యారంగంలో అనన్య సామాన్యమైన ప్రతిభను కనపరుస్తూ జీవితంలో ఉన్నతస్థానాన్ని అధిరోహించాలని ఆశిస్తూ ఆదిత్య విద్యాసంస్థల సెక్రటరీ ఎన్.కె.దీప్తిరెడ్డి, వైస్ ఛైర్మన్ ఎన్. సతీష్ రెడ్డి, జూనియర్ కాలెజెస్ కోర్డినేటర్ కె. లక్ష్మీకుమార్, డైరక్టర్లు ఎస్.వి. రాఘవరెడ్డి, ఎస్.పి.గంగిరెడ్డి, ఐ.ఐ.టి ప్రిన్సిపాల్ జె.మెయినా మరియు ఆదిత్య నిర్వహణలో గల ఇతర కేంద్రాలలో గల కళాశాలల ప్రిన్సిపాల్స్ అత్యధిక గ్రేడ్లను సాధించిన విద్యార్థులను, ఉత్తమ శిక్షణనందించిన అధ్యాపకవర్గాన్ని అభినందించారు.



# గోవుల మరణం పై టీటీడీ మాజీ చైర్మన్ ఆరోపణలు అవాస్తవం

- మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర జరుగుతోంది
- మాజీ టీటీడీ బోర్డు సభ్యురాలు, కో ఆర్డినేటర్ "పిల్లి "



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 13:** తిరుపతిలోని ఎస్వీ గోశాలలో 100కు పైగా ఆవులు మృతి చెందాయంటూ తప్పుడు ప్రచారాలు చేస్తూ రాజకీయం చేయడం దారుణమని,పవిత్రమైన తిరుపతికి కరుణాకర్రెడ్డి అరిష్టంలా తయారయ్యారని మాజీ టీటీడీ బోర్డు సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి, కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి దుయ్యబట్టారు. ఆది వారం వలసపాకల గ్రామంలోని తమ స్వగృహం వద్ద
ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... శ్రీవారి లడ్డూ ప్రసాదాన్నే కల్తీ చేసిన వ్యక్తులు ఇలాంటి ఆరోపణలు చేయడం నీచ సంస్కృ తికి నిదర్శమని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో మనుషులకే రక్షణ లేకుండా పోయిందని మాస్క్ లు అడిగినం దుకు దళిత డాక్టర్ సుధాకర్ మృతి చెందడానికి కారణమయ్యారని దుయ్యబట్టారు. తప్పు చేసిన వారిని శ్రీ వేంకటేశ్వరుడు వదిలి పెట్ట రని వాస్తవాలు చర్చించేందుకు భూమన కరుణాకర్రెడ్డి ముందుకు రావాలని సవాల్ విసిరారు.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా టీటీడీపై భూమన కరుణాకరరెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

'అదో నల్లరాయి.. దాని మీదకు చెప్పు విసిరితే ఏమవుతుందంటూ గతంలో వెంకటేశ్వరస్వామిపై అనేక విమర్శలు చేసిన కరుణాకర్ రెడ్డి మరోసారి దుష్ప్రచారానికి తెరలేపారన్నారు.అలజడి సృష్టించేందుకు, ప్రశాంతతకు భంగం కలిగించేందుకు టీటీడీపై రోజుకో తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. కోటిమంది దేవతలతో సమానంగా భావించే గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేస్తూ టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారన్నారు.గోశాలలో 100 ఆవులు చనిపోయాయంటూ కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తిఅవాస్తవమన్నారు.గోశాలలోని ఆవులు వృద్ధాప్యం, డెలివరీ సమయంలో, వ్యాధులతో నెలకు సగటున 10 ఆవుల వరకు మృత్యువాత పడుతుంటాయని. ఇవి గత అయిదేళ్ల గణాంకాలు చూస్తే స్పష్టమవుతుందన్నారు. గడిచిన మూడు నెలల్లో వృద్ధాప్యం,వ్యాధులు వంటి కారణాలతో 40 ఆవులు మృత్యువాత పడడం జరిగిందని..కరుణాకర రెడ్డి ప్రెస్ మీట్ లో చనిపోయినట్లు చూపించిన ఆవుల ఫోటోలు ఇక్కడివి కాదు, ఎక్కడివో.. వాటిని అడ్డుపెట్టుకుని టీటీడీ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు.

నేను నాస్తికుడినని స్వయంగా కరుణాకరరెడ్డి ప్రకటించుకున్న విషయం వాస్తవం కాదా?..వెంకటేశ్వరస్వామిదేముంది.. ఒక నల్ల రాయి.. దానిని పెకిలించేస్తానంటూ గతంలో ప్రకటించలేదా?..

కరుణాకర్ రెడ్డి టీటీడీ ఛైర్మన్ గా పనిచేసిన సమయంలో ప్లాస్మా టీవీల కుంభకోణం, తాళిబొట్ల కుంభకోణం, టిక్కెట్లు అమ్ముకోవడం, డాలర్లు మాయం చేయడం వంటి దుశ్చర్యలకు పాల్పడలేదా?..

కోవిడ్ సమయంలో స్వామి వారి ప్రసాదాలను కూడా దారిమళ్లించి అపచారాలకు పాల్పడిన చరిత్ర కరుణాకరరెడ్డిది కాదా?..

కరుణాకరరెడ్డి కుమార్తె నీహారెడ్డి పెళ్లిని క్రైస్తవ మత ఆచారాలతో చేసిన మాట వాస్తవం కాదా?..

తిరుపతి కొండపై అన్యమత ప్రచారాన్ని ప్రోత్సహించింది, ఏడుకొండలను 5 కొడలుగా మార్చి కుట్ర చేసింది, టీటీడీని కూడా ప్రైవేట్ లిమిటెడ్ గా మార్చే చర్యలకు పాల్పడింది నువ్వు కాదా?.చేసిన తప్పుడు పనులకు విధుల దూరం అయిన హరనాథ్ రెడ్డి అనే వ్యక్తి కోసం టీటీడీ పై తప్పుడు ప్రచారాలు చేస్తారా? అని ప్రశ్నించారు.మత విద్వేషాలు రెచ్చగొడుతున్నందుకు, టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేలా అసత్య ఆరోపణలు చేస్తున్నందుకు చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు పోలీసుశాఖ పరిశీలించాలని డిమాండ్ చేశారు.తిరుమల శ్రీ వేంకటేశ్వరునితో రాజకీయాలు చేయడమంటే తమ పతనాన్ని తామే కొని తెచ్చుకుంటున్నారని అసత్య ప్రచారాలు చేయవద్దని హితవు పలికారు.ఈసమావేశంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో కామర్స్ ఫెస్ట్ ఆరా- 2025



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 13:**ఆదిత్య డిగ్రీ, పీజీ (స్వయం ప్రతిపత్తి) కళాశాల కామర్స్ విభాగం విద్యార్థులు ఆరా- 2025 కామర్స్ ఫెస్ట్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.దీనిలో భాగంగా ముందుగా ఆదిత్య డిగ్రీ , పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ . వి.ఎల్ నాయుడు చేతుల మీదుగా ఆరా–2025 బ్రోచర్ను విడుదల చేశారు.

అనంతరం డాక్టర్ బిఈవిఎల్ నాయుడు మాట్లాడుతూ కామర్స్ విభాగం విద్యార్థులు గత దశాబ్దకాలంగా ప్రతి ఏటా "ఆరా" కామర్స్ ఫెస్టు నిర్వహిస్తున్నామని అన్నారు.విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలతో పాటు నిర్వహణ సామర్థ్యం సమయపాలన పెరుగుతుందని తెలిపారు.తమ కళాశాలలో కామర్స్ విద్యార్థులు 95 శాతానికి పైబడి ఉద్యోగాలు సాధించారని అన్నారు.సైన్స్ విద్యార్థులతో పోటీపడి కామర్స్ విద్యార్థులు ఈ రకమైన విజయాలు సాధించడానికి అభినందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ అబ్దుల్ అజీజ్ హాజరయ్యారు. విద్యార్థుల్లో సాఫ్ట్ స్కిల్స్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. మూడో సంవత్సరం డిగ్రీ చదువుతున్న విద్యార్థులు ఇంటర్వ్యూల్లో మెలకువలు గురించి తెలియజేశారు.ముఖ్య అతిథి అబ్దుల్ ఆజీజ్ చేతుల మీద కామర్స్ మ్యాగజైన్ విడుదల చేశారు.విద్యార్థులను ఆదిత్య విద్యా సంస్థ అధినేత డాక్టర్ ఎన్ శేషారెడ్డి, డిగ్రీ ,పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సి సత్యనారాయణ,ఇన్చార్జి మూర్తి అభినందించారు.ఈ కార్యక్రమంలో కామర్స్ విభాగాధిపతి ఎస్ ఏజీ అలీ, స్రవంతి, నరసింహారావు తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జగన్ కి పద్మనాభరెడ్డి ఆత్మీయ లేఖ



**హైదరాబాద్ పెన్ పవర్:** ఎవరీ పద్మనాభరెడ్డి. జగన్ కి ఆయనకు ఏమిటి అనుబంధం. ఎందుకీ ఆత్మీయ లేఖ అన్న డౌట్ ఠక్కున ఎవరైనా రావచ్చు. పద్మనాభరెడ్డి దశాబ్దాలుగా ఏపీలో రాజకీయం గురించి తెలిసిన వారికి పరిచయం ఉన్న వారే. అలాగే ఆయనకు జగన్ కి అనుబంధం పెనవేసిన పార్టీగా వైసీపీ ఉంది. మరి ఆయన పూర్తి పేరు చెబితే అందరికీ ఎరుక అవుతుంది. ఆయన ముద్రగడ పద్మనాభరెడ్డి. వెనకటి పేరు ముద్రగడ పద్మనాభం. ఈ రోజుకీ అంతా అలాగే పిలుస్తారు. కానీ పవన్ మీద పిఠాపురంలో పందెం కట్టిన ఆయన తన పేరుని పంతం కొద్దీ మార్చుకున్నారు. అలా గెజిట్ నోటిఫికేషన్ లో కూడా ప్రకటించారు. దాంతో ఎవరు ఆయనను పద్మనాభంగా పిలిచినా ఆయన మాత్రం తన లెటర్ ప్యాడ్ మీద కానీ తన సంతకం కానీ పద్మనాభరెడ్డి గానే పేర్కొంటూ ఉంటారు. ఇక ఆయన తాజాగా జగన్ కి తాజాగా లేఖ రాసారు. ఆ లేఖ మొత్తం జగన్ మీద ప్రేమ ఆత్మీయత ఉంది. తనకు వైసీపీ రాజకీయ వ్యవహారాల కమిటీలో స్థానం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. తనకు ప్రేమతో ఈ పదవి ఇచ్చారాని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.ఇక తన మీద బాధ్యతలు పెట్టినందుకు ఆయన స్వాగతిస్తూనే జగన్ ని అధికారంలోకి తిరిగి తెచ్చేలా తన శక్తివంచన లేకుండా కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు. ఇక జగన్ ఒక్కరే పేదలకు ఆక్సిజన్ లాంటి వారు అని అన్నారు. అంతే కాదు వైసీపీ 2029లో అధికారంలోకి తప్పకుండా వస్తుందని నమ్మకంగా చెబుతున్నారు. వైసీపీ పవర్ లోకి వచ్చాక సీఎం పీఠం మీద ఎవరూ తొంగి చూడకుండా చిరకాలం జగన్ పాలించాలని ఆ విధంగా ఆయన పాలన ఉండాలని పద్మనాభరెడ్డి మనసారా కోరుకున్నారు.ఇదిలా ఉంటే ఏపీలో కూటమి పాలనలో పేదలకు న్యాయం జరగడంలేదనే పరోక్ష విమర్శ కూడా ఆయన లేఖలో ఉందని అంటున్నారు. జగన్ పేదలకు ఆక్సిజన్ అంటే ఇతర పార్టీలు కాదనే అర్థం కదా అని అంటున్నారు. మరో వైపు చూస్తే జగన్ సీఎం సీటు ఎక్కాక మరొకరు ఆ వైపు చూడకూడదని ఆయన కోరుకుంటున్నారు.ఏపీలో చూస్తే వెయిటింగ్ చీఫ్ మినిస్టర్లుగా ఇద్దరు కనిపిస్తారు. ఒకరు నారా లోకేష్. మరొకరు పవన్ కళ్యాణ్. పైగా పవన్ ముద్రగడ సామాజిక వర్గానికి చెందిన వారే. ఇక ఆ సామాజిక వర్గం నుంచి ఇప్పటిదాకా ఎవరూ సీఎం కాలేదు. కానీ ముద్రగడ మాత్రం జగన్ ఎప్పటికీ సీఎం కావాలని కోరుతున్నారు.మొత్తానికి చూస్తే జగన్ పట్ల అదే ప్రేమ ఆత్మీయత చూపిస్తున్న పద్మనాభం అలియాస్ పద్మనాభరెడ్డి గోదావరి జిల్లాలలో జనసేన తాకిడిని తట్టుకుని వైసీపీని 2029 ఎన్నికల నాటికి అక్కడ బలోపేతం చేస్తారా అన్నదే అంతా చర్చిస్తున్నారు. అయితే రాజకీయ గాలి మారిన నాడు ముద్రగడ కూడా తన అసలు పవర్ ఏంటో చూపిస్తారు అంటున్నారు.

## 64-54.... వివాహేతర బంధం.. సిగ్గుపడిన వేళ!



**హైదరాబాద్ పెన్ పవర్:** మన దేశంలో వివాహేత బంధం కూడా చట్టబద్ధం అయిపోయిన విషయం తెలిసిందే. దీనికే చట్టం పరిభాషలో %-%సహజీవనం%-%. అయితే..ఇలాంటి వివాహేత బంధం కూడా సిగ్గు పడే ఘటన ఒకటి ఏపీలో చోటు చేసుకుంది. వయసు, బాధ్యతలు, కుటుంబాలను కూడా విస్మరించి.. సంబంధంలో మునిగి తేలిన జంట.. చివరకు అఘాయిత్యానికి పాల్పడి.. ఆసుపత్రిలో చావు బతుకుల మధ్య అల్లాడుతున్నారు. వీరి కథ తెలిసిన వారు జాలి పడాల్సింది పోయి.. తిట్టిపోస్తున్నారు. మరి అలా ఉంది వీరి కథ!!

### ఎక్కడ? ఎవరు?

బాపట్లకు చెందిన లక్ష్మీనారాయణకు 64 సంవత్సరాలు. రైల్వేలో పనిచేసి రిటైరయ్యారు. భార్య సహా పెళ్లి చేయాల్సి న ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. కుటుంబ పోషణ కోసం.. ఆయన ఓ చోట రైల్వే టికెట్ల బుకింగ్ కేంద్రాన్ని పెట్టుకున్నారు. ఈ క్రమంలో ఇక్కడకు వచ్చిన మాదవి అనే మహిళతో నారాయణకు పరిచయం ఏర్పడింది. పోనీ.. ఈమె వయసేమన్నా తక్కువా? అంటే.. కాదు.. ఈమెకు కూడా 54 ఏళ్ల వయసు.

అంతేకాదు.. ఈమెకు కూడా భర్త, పెళ్లి అయిన కుమార్తె, పెళ్లీడుకు వచ్చిన కొడుకు ఉన్నారు. అయితేనేం.. బుద్ధి కర్మానుసారిణి.. అన్నట్టుగా.. ఇరువురి మధ్య ప్రేమ చిగురించి.. అది కాస్తా వివాహేతర బంధానికి దారి తీసింది. వారానికి మూడు నుంచి నాలుగుసార్లు ఇరువురూ.. బయటకు వెళ్తున్నారని స్థానికులు తెలిపారు. ఇదిలావుంటే.. తాజాగా లక్ష్మీనారాయణతో ఒక రోజంతా ఉండాలని భావించిన మాధవికి అవకాశం రాలేదు.ఇంతలో లక్ష్మీనారాయణ సతీమణి.. అరుణకు.. కంటి ఆపరేషన్ అవసరమైంది. ఈ నేపథ్యంలో ఆమెను హైదరాబాద్‌కు తీసుకువెళ్లేందుకు ఆయన రెడీ అయ్యారు. ఈ విషయం తెలిసిన ప్రేమికురాలు మాధవి.. నువ్వు ఇక్కడే ఉండు.. మనం మీ ఇంటికి వెళ్దాం.. ఆమెను పిల్లలతో కలిపి హైదరాబాద్‌కు పంపించు.. అని చెప్పింది. కానీ, ఎంతైనా కట్టుకున్న బంధం కదా.. అనుకున్నాడో ఏమో.. లక్ష్మీనారాయణ.. తన భార్యతో తానే వెళ్తానని.. ఆపరేషన్ చేయించి వస్తానని చెప్పాడు.

కానీ, మాధవి వినిపించుకోలేదు. అంతేకాదు.. హుటాహుటిన పెట్రోల్ డబ్బాతీసుకువచ్చి.. నారాయణపై పోసి.. తనపైనా పోసుకుని నిప్పంటించుకుంది. మాధవి 80 శాతం, లక్ష్మీనారాయణ 60 శాతం కాలిపోయారు. వెంటనే స్థానికులు ఇద్దరినీ చికిత్స నిమిత్తం బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. ఈ విషయం వైరల్ గా మారడంతో అందరూ ముక్కున వేలేసుకుంటున్నారు. పెళ్లీడు కొచ్చిన పిల్లలను వదిలేసి ఇదేం పని! అని శాపనార్థాలు పెడుతున్నారు. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు.

# తండ్రి ఓడించారు...కొడుకు అదే జెండా పట్టుకున్నారు



**హైదరాబాద్ పెన్ పవర్:** రాజకీయాలు అంటే ఇవేనేమో అనిపిస్తుంది జరుగుతున్న వాటిని చూస్తే. ఒక రాజకీయం ఇంట్లోకే వచ్చేసినట్లుగా ఉంది. ఇదిలా ఉండగా విశాఖ జిల్లా గాజువాకలో వైసీపీకి చెందిన కీలక నేత కుటుంబం నుంచి కార్పోరేటర్ తిప్పల వంశీరెడ్డి జనసేనలో చేరుతున్నారు. తిప్పల నాగిరెడ్డి వైసీపీలో ఉన్నారు. ఆయన 2019లో గాజువాక నుంచి వైసీపీ తరఫున పోటీ చేసి జనసేన నుంచి పోటీ పడిన ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ని ఓడించారు.

దాంతో జెయింట్ కిల్లర్ గా పేరు గడించారు. ఇక తిప్పల కుటుంబానికి రాజకీయంగా గాజువాకలో ఎంతో పేరు ఉంది. మొదట కాంగ్రెస్ లో ఉన్న తిప్పల కుటుంబం ఆ తరువాత వైసీపీలో చేరింది. ఇక తిప్పలకు ఎమ్మెల్యే కావాలన్నది కోరిక. 2009 నుంచి ఆయన పోటీ చేస్తే 2019లో ఆయన కోరిక తీరింది. ఆయన మూడు సార్లు ఎమెల్యేగా పోటీ చేస్తే ఒకసారి విజయం సాధించారు.

అయితే వైసీపీ ఆయనకు రెండు సార్లు అవకాశం ఇచ్చింది. ఇక గాజువాక వైసీపీ ఇంచార్జి గా తిప్పల దేవన్ రెడ్డిని వైసీపీ నియమించింది. తిప్పల నాగిరెడ్డి రాజకీయ వారసుడిగా ఆయన కుమారుడిని తీసుకుని వచ్చారు. దానికి వైసీపీ అధినాయకత్వం ఆమోదముద్ర వేసింది.అయితే అదే తిప్పల కుటుంబంలో మరో కుమారుడు అయిన తిప్పల వంశీరెడ్డి జనసేనలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. దాంతో వైసీపీలో కలకలం చెలరేగుతోంది. విశాఖలో వైసీపీ మేయర్ ని గద్దె దించడానికి కూటమి గట్టిగా ప్రయత్నం చేస్తోంది.అయితే కూటమికి సరిపడా కార్పోరేటర్లు ఇంకా కావాల్సి ఉంది. దాంతో ఆయా పార్టీలు వైసీపీ మీద గురి పెడుతున్నారు. ఈ క్రమంలో తిప్పల నాగిరెడ్డి కుమారుడితో మాజీ మంత్రి జనసేనకు చెందిన సీనియర్ నేత అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామక్రిష్ణ చర్చలు జరిపారు. అవి ఫలవంతం కావడంతో రేపో మాపో జనసేన అధినేత పవన్ సమక్షంలో తిప్పల వంశీరెడ్డి ఆ పార్టీ తీర్థం పుచ్చుకుంటారు అని అంటున్నారు.ఇదిలా ఉంటే అన్న తండ్రి ఉన్న వైసీపీలో ఉండకుండా వంశీరెడ్డి ఎందుకు ఇలా చేస్తున్నారు అంటే అక్కడే రాజకీయం ఉందనే వారు ఉన్నారు. ఈ రోజుల్లో తండ్రి ఒక పార్టీ కొడుకు మరో పార్టీగా ఉండడం అన్నది సర్వసాధారణమే అని అంటున్నారు.

పైగా ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా అధికారం ఇంట్లో ఉండేలా నాయకులు తమదైన శైలిలో ప్లాన్స్ చేస్తున్నారు అని అంటున్నారు. ఇంకో వైపు చూస్తే వైసీపీ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ అవిశ్వాసాన్ని తీసుకుంది. మేయర్ సీటుని తాము కాపాడుకుంటామని వైసీపీ నేతలు అంతా ముక్తకంఠంతో చెబుతున్నారు.ఈ నేపథ్యంలో పార్టీలో సీనియర్ నాయకులుగా ఉన్న వారి కుటుంబ సభ్యులే పార్టీ గీత దాటి వెళ్తూంటే వైసీపీని కాపాడేది ఎవరు అన్న చర్చ వస్తోంది. వైసీపీని దించేస్తామని కూటమి నేతలు కచ్చితంగా చెబుతుంటే తమ పార్టీ వారిని కాపాడుకోలేని స్థితిలో వైసీపీ ఉందా అన్న చర్చ సాగుతోంది.

ఇక వైసీపీ మేయర్ ని దించేసేందుకు అనువైన వ్యూహాల కోసం టీడీపీ కూటమి పెద్దలు తాజగా విశాఖలో ఒక హెటల్ లో సమావేశం అయి అన్ని విషయాలను చర్చించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అవిశ్వాసాన్ని గెలిచి తీరుతామని కూటమి నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# సామాజిక వర్గాలపై.. కూటమి వ్యూహం.. జగన్‌కు చెక్ ..!

**హైదరాబాద్ పెన్ పవర్:** వచ్చే ఎన్నికలకు సంబంధించి.. కూటమి ప్రభుత్వం ఇప్పటి నుంచే గ్రౌండ్ వర్క్ ప్రారంభించింది. ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల్లో వైసీపీకి బలమైన పోటీ దారుగా .. జనసేన నిలబడేలా చాలా వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఇక, బీసీలను చంద్రబాబు, టీడీపీ దరి చేర్చుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇక, మైనారిటీలు మాత్రమే.. జగన్ వైపు ఉన్నట్టు కనిపిస్తున్నా.. అది ఎంత వరకు అనేది చెప్పడం కష్టంగానే మారింది. ఇలాంటి సమయంలో వైసీపీ వ్యూహాత్మకంగా అడుగులు వేయాలని నిర్ణయించింది.వాస్తవానికి ఆది నుంచి కూడా.. వైసీపీకి ఎస్సీ, ఎస్టీలు, మైనారిటీలు.. చేరువ అయ్యారు. కాంగ్రెస్ కు అను కూలంగా ఉన్న ఆయా వర్గాలను.. వైసీపీ తనవైపు తిప్పుకొని.. 2014 నుంచి ఇప్పటి వరకు కూడా కాపాడు కుంది. తాజా ఎన్నికల్లోనూ కూటమి హవాతో వైసీపీ తుడిచిపెట్టుకుపోయినా.. ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల్లో పట్టును నిలబెట్టుకుంది. అయితే.. దీనిపై కూటమి వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. దీనిలో భాగంగానే ఎస్సీ, ఎస్టీలను తనవైపు తిప్పుకొనేందుకు జనసేన చాలా ప్రయత్నాలు చేస్తోంది.ఎస్సీల నియోజకవర్గాల్లో కార్యక్రమాలు చేపడుతోంది. ఇక, బీసీల విషయానికి వస్తే.. చంద్రబాబు వీరిని మరింత అక్కున చేర్చుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. దీనిలో భాగంగానే.. బీసీలకు పెద్ద పీట వేస్తున్నా మని.. పదవులు.. పథకాలు కూడా.. వారికి చేరువ చేస్తున్నామని చెబుతున్నారు. బీసీలు ఎక్కువ గా ఉన్న నియోజకవర్గాల్లో సంక్షేమ పథకాలను మరింత ఎక్కువగా ఇస్తామని కూడాచెబుతున్నారు. మొత్తంగా ఎస్సీ, ఎస్టీ ఓటు బ్యాంకుపై జనసేన, బీసీ ఓటు బ్యాంకుపై టీడీపీ పట్టు పెంచుకుంటున్నాయి.



హిందూ ఓటర్లు.. ఎలానూ.. బీజేపీ లేదా.. జనసేన వైపు మొగ్గు చూపడం ఖాయమనిచర్చ సాగుతోంది. ఇలాంటి సమయంలో జగన్ కూడా వ్యూహాత్మకంగా రాజకీయ అడుగులు వేయకపోతే.. భవిష్యత్తు మరింత ఇబ్బంది అవుతుంది. దీనిని గమనించినజగన్.. గతంలో తాను చేసిన పాలనను, ఇచ్చిన పదవులను ఇప్పుడు గుర్తు చేసే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలో తాజాగా ఆయన.. పార్టీ నాయకులు.. వైసీపీ పాలనను ప్రజల మధ్యకు తీసుకువెళ్లాలని ఆయన చెప్పారు. మరి ఇది ఏమేరకు సక్సెస్ అవుతుందో చూడాలి.

# కొలిక్కివస్తున్న కియా కేసు.. ఐదేళ్లుగా ఇంటిదొంగల చేతివాటం!




**హైదరాబాద్ పెన్ పవర్:** కియా పరిశ్రమలోని కారు ఇంజిన్ల మాయం కేసు ఓ కొలిక్కి వస్తోంది. ఈ కేసును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో డీజీపీ కార్యాలయమే రంగంలోకి దిగింది. డీజీపీ ప్రత్యేక పర్యవేక్షణలో సుమారు 20 మందితో ప్రత్యేక పోలీసు బృందం కేసును దర్యాప్తు చేస్తోంది. ఈ వ్యవహారంలో కీలక నిందితుడిగా కియా పరిశ్రమలో పనిచేస్తున్న తమిళనాడు వాసిని గుర్తించినట్లు ప్రచారం జరుగుతోంది. పరిశ్రమలో మొత్తం 940 కారు ఇంజిన్లు మాయం అవ్వగా, అన్నీ ఒక్కసారే చోరీ అవ్వలేదని నిందితులు, దపదపాలుగా ఇంజిన్లు తరలించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. సుమారు ఐదేళ్లుగా ఈ వ్యవహారం నడుపుతున్నారని, ఒక్కో కారు ఇంజిన్ విలువ రూ. 2.50 లక్షలు ఉంటుందని చెబుతున్నారు. మొత్తం రూ. 23.50 కోట్లను ఇంటి దొంగలు దోచేశారని కియా యాజమాన్యం చెబుతోంది.

సత్యసాయి జిల్లా పెనుగొండ మండలంలో ఉన్న కియా పరిశ్రమలో కారు ఇంజిన్ల దొంగతనం కేసులో ఏ1గా కియా ఉద్యోగి ని పోలీసులు గుర్తించినట్లు ప్రచారం జరుగుతోంది. గత ఏడాది డిసెంబరు 12న ఒక ఉద్యోగి విధులు నిర్వహించే చోటు వద్ద కాకుండా, వేరే చోట సంచరించినట్లు కియా పరిశ్రమ ప్రతినిధులు గుర్తించారు. అతడి కదలికపై సీసీ కెమెరాల ద్వారా పరిశీలించగా, 940 కారు ఇంజిన్ల మాయం వెనుక అతడే కీలక సూత్రధారి అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అంటున్నారు. ఇంజన్ షాప్ మొబిస్ గేట్ వద్ద అనధికారిక వాహనాలు సంచరించే సమయంలో అతడు ఉన్నట్లు సీసీ కెమెరాల్లో రికార్డు అయిందని పోలీసులు నిర్ధారించుకున్నారు. దీంతో తమిళనాడులో ఉన్న అతడిని అదుపులోకి తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. అతడు ఇచ్చిన సమాచారం మేరకు ఇతరుల అదుపులోకి తీసుకునేందుకు వేట కొనసాగిస్తున్నారని చెబుతున్నారు.

ఈ ఏడాది జనవరిలో చేపట్టిన వార్షిక తనిఖీల్లో పరిశ్రమలో 940 ఇంజిన్ల లెక్క సరిపోలడం లేదని పరిశ్రమ ప్రతినిధులు గుర్తించారు. ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకున్న కియా యాజమాన్యం అంతర్గత విచారణ చేపట్టింది. అయితే అసలు దొంగలు ఎవరో అనేది తేలకపోవడంతో గత నెల 19న కియ ఇండస్ట్రియల్ పోలీసుస్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ విషయం ప్రభుత్వానికి చేరడంతో సిట్ ఏర్పాటుకు ఆదేశించింది. డీజీపీ పర్యవేక్షణలో కేసును వేగంగా కొలిక్కి తేవాలని ఆదేశించడంతో పోలీసులు ఈ కేసును సవాల్ గా తీసుకున్నారని చెబుతున్నారు. దీంతో ప్రధాన అనుమానితుడును అదుపులోకి తీసుకున్న పోలీసులు మొత్తం కుట్రను ఛేదించే పనిలో నిమగ్నమయ్యారు.కేసు దర్యాప్తు చేస్తున్న పోలీసులు పలు కీలక అంశాలను గుర్తించినట్లు చెబుతున్నారు. ప్రధానంగా చోరీ వెనుక ఓ రాష్ట్రం వారి పాత్రే ఎక్కువగా ఉందని అనుమానిస్తున్నారు. ప్రధాన నిందితుడు సలీం తమిళనాడు వాసిగా గుర్తించిన పోలీసులు.. మిగిలిన నిందితుల్లో ఎక్కువ మంది ఆ రాష్ట్రం వారే ఉన్నారని అంటున్నారు. కియా పరిశ్రమలో తమిళనాడు వారే ఎక్కువగా పనిచేస్తున్నారు. దీంతో నిందితులు అంతా ఒకరికి ఒకరు సహకరించుకుని దోపిడీకి పాల్పడినట్లు భావిస్తున్నారు. కియాలో మొత్తం 54 ప్లాంట్లు ఉన్నాయి. ప్రధాన పరిశ్రమకు అనుబంధంగా మరికొన్ని అనుబంధ యూనిట్లు పనిచేస్తున్నాయి. ఇక్కడ గంటకు 58 కార్లను తయారు చేస్తారు. రూ.వేల కోట్ల లావాదేవీలు, వేలాది మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. దీంతో తొలుత నిందితులను గుర్తించడంలో జాప్యం జరిగిందని అంటున్నారు. వేలాది మంది పనిచేస్తున్న పరిశ్రమలో దొంగలను గుర్తించడం తమతో కాకపోవడంతో పోలీసులను ఆశ్రయించింది కియా యాజమాన్యం. దీంతో గత నెల 19న పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆ తర్వాత కేసు దర్యాప్తులో వేగం పెరిగి నిందితుల గుట్టు రట్టైందని అంటున్నారు.

# సన్‌రైజర్స్.. బౌలింగ్‌పైనా గురిపెడితేనే



**హైదరాబాద్ పెన్ పవర్:** స్వయంగా కెప్టెనే స్టార్ పేసర్. అతడికి తోడుగా ఓ సీనియర్ ఫాస్ట్ బౌలర్. వీరితోపాటు ఒకప్పటి 'పర్పుల్' క్యాప్ హీరోనూ పేసర్‌గా తెచ్చుకుంది. ఇంతమంది స్టార్లున్నా సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలింగ్ మాత్రం తీసికట్టుగానే తయారవుతోంది. ఒకప్పుడు ఎస్‌ఆర్‌హెచ్ బౌలింగ్ అంటే అందరికీ హడల్. ఇప్పుడు మాత్రం వీరి బౌలింగ్‌లో ప్రత్యర్థి బ్యాటర్లు వీరబాదుడు బాదుతుండటం ఫ్యాన్స్‌ను నిరాశకు గురి చేస్తోంది. తాజాగా పంజాబ్ కింగ్స్ హైదరాబాద్‌పై 240ం పరుగులు చేయడం గమనార్హం. బ్యాటర్లు రాణించి భారీ టార్గెట్‌ను ఛేదించారు కాబట్టి సరిపోయింది. లేకపోతే మరో ఓటమిని మూటగట్టుకునేదే.

**ఆ పరిణితి ఎక్కడ?**

టీ20ల్లో బ్యాటర్లదే హవా అని తెలిసిందే. కానీ, తెలివిగా బంతులేస్తే వారిని కట్టడి చేయొచ్చని బౌలర్లు నిరూపించారు. పవర్‌ప్లేలో బ్యాటర్లు విరుచుకుపడుతూ ఉంటారు. అక్కడా వికెట్లు తీసి సత్తా చాటిన 'స్టార్' పేసర్లూ ఉన్నారు. ఆ జాబితాలో భువనేశ్వర్ కుమార్ ఒకడు. అతడిని వదిలేసిన ఎస్‌ఆర్‌హెచ్ షమీని తీసుకుంది. షమీ కూడా సీనియరే. భారత్ తరఫున ఎన్నో మ్యాచుల్లో గెలిపించాడు. ఐపీఎల్‌లోనూ పలు సీజన్లలో తన సత్తా ఏంటో చూపించాడు. గుజరాత్ తరఫున గత ఎడిషన్లలో అదరగొట్టాడు. అలాంటి బౌలర్ నుంచి హైదరాబాద్ అభిమానులు చాలా ఆశించారు. తీరా ఇక్కడికి వచ్చాక నాణ్యమైన ప్రదర్శన చేయలేక ఇబ్బందిపడుతున్నాడు. గత ఐదు మ్యాచుల్లో కనీసం 11 ఎకానమీతో పరుగులు ఇచ్చాడు. తాజాగా పంజాబ్‌తో మ్యాచ్‌లో ఏకంగా 75 పరుగులు సమర్పించుకున్నాడు. ఆరు మ్యాచుల్లో కేవలం ఐదు వికెట్లే పడగొట్టాడు. పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటే.. వైవిధ్యంగా బంతులేస్తేనే ఫలితం సానుకూలంగా వస్తుందనేది కాదనలేని సత్యం. ఈ విషయంలో షమీ కాస్త సమయస్ఫూర్తి ప్రదర్శించాలి. స్లో బంతులు, ఆఫ్ కట్టర్లు, బౌన్సర్లను సరైన సమయంలో సంధిస్తేనే ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేయగలమని క్రికెట్ విశ్లేషకుల సూచన.

**నిలకడ లేకుండా..**

కెప్టెన్ పాట్ కమిన్స్ సూపర్ బౌలర్. ఆసీస్ జట్టును బౌలింగ్ ప్రతిభతో గెలిపించాడు. గత ఐపీఎల్ సీజన్‌లోనూ హైదరాబాద్‌ను ఫైనల్‌కు తీసుకెళ్లాడు. మరి అలాంటి కమిన్స్ నుంచి ఈసారి పేలవ బౌలింగ్ రావడం అభిమానులను షాక్‌కు గురి చేస్తోంది. అయితే, దీనికి కారణం కూడా లేకపోలేదు. షమీ తేలిపోవడంతో ఆ భారం కమిన్స్‌పై పడుతోందనేది కొందరి వాదన. గతంలో పవర్ ప్లే స్పెషలిస్ట్ భువనేశ్వర్ ముందుండి నడిపించేవాడు. తొలి ఆరు ఓవర్లలో ప్రత్యర్థికి చెందిన బ్యాటర్లను ఒత్తిడికి గురి చేసి వికెట్ తీసేవాడు. ఆ తర్వాత నట్టూ (నటరాజన్) కూడా కట్టుదిట్టంగా బంతులేసేవాడు. ఎలాంటి ఒత్తిడి లేకుండా కమిన్స్ విజృంభించేవాడు. ఈసారి కొన్ని మ్యాచుల్లో ఫర్వాలేదనిపించినా సరిపోలేదు. ఆరు మ్యాచుల్లో 4 వికెట్లే పడగొట్టాడు. ఆడమ్ జంపాను రెండు మ్యాచుల్లో ఆడించినా పెద్దగా ప్రయోజనం దక్కలేదు. 8 ఓవర్లలో 94 పరుగులు సమర్పించాడు. హైదరాబాద్ తరఫున హర్షల్ పటేల్ టాప్ వికెట్ టేకర్. ఇప్పటి వరకు 8 వికెట్లు తీశాడు. కానీ, భారీగా పరుగులు ఇస్తుండటం కలవరానికి గురి చేసే అంశం. మొత్తం 17 ఓవర్లలో 164 పరుగులు అంటే దాదాపు 9కిపైగా సగటుతో బౌలింగ్ చేస్తున్నాడు. యువ స్పిన్నర్ జీషాన్ అన్సారీ తనకొచ్చిన ఛాన్స్‌ను సద్వినియోగం చేసుకుంటున్నాడు. సిమర్‌జిత్ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోలేక ఇబ్బంది పడ్డాడు.

**బ్యాటింగ్‌పైనే భారం వద్దు..**

ఈ సీజన్‌లో తొలి మ్యాచ్ నుంచి సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లపైనే ఎక్కువ ఒత్తిడి ఉంది. ఓడిపోయిన వాటిల్లో బ్యాటింగ్ విభాగం సరిగా ఆడలేదని విమర్శలు చేసినా.. కీలకంగా వ్యవహరించాల్సిన బౌలింగ్ ఏ దశలోనూ మెప్పించలేదు. పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా లేనప్పుడు బౌలర్లే బాధ్యతాయుతంగా ప్రత్యర్థిని కట్టడి చేయాలి. అలా జరగడంలో విఫలమైనందునే సన్‌రైజర్స్‌కు వరుసగా నాలుగు పరాజయాలు ఎదురైనట్లు గణాంకాలు చూస్తే తెలిసిపోతుంది. ఎస్‌ఆర్‌హెచ్ ఇంకా 8 మ్యాచులు ఆడాల్సి ఉంది. ప్రస్తుతం ఖాతాలో నాలుగు పాయింట్లు ఉన్నాయి. ప్లేఆఫ్స్ చేరుకోవాలంటే కనీసం ఆరు మ్యాచుల్లో గెలవాలి. అలా జరగాలంటే కేవలం బ్యాటింగ్‌తోనే కాకుండా.. మెరుగైన బౌలింగ్ ఉంటేనే తేలికగా మారుతుంది.

# కోహ్లీ సింపుల్ క్యాచ్ మిస్.. కీలక ఇన్నింగ్స్‌తో అదరగొట్టిన జురెల్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆదివారం (ఏప్రిల్ 13) రాజస్థాన్ రాయల్స్ తో జరుగుతున్న మ్యాచ్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ ఈజీ క్యాచ్ మిస్ చేశాడు. ఇన్నింగ్స్ 17 ఓవర్ చివరి బంతికి ఈ సంఘటన చోటు చేసుకుంది. సుయాష్ శర్మ వేసిన 17 ఓవర్ చివరి బంతిని ధృవ్ జురెల్ లాంగ్-ఆఫ్ లో భారీ షాట్ కొట్టాడు. టైమింగ్ సరిగా కుదరకపోవడంతో.. ఈ క్యాచ్ నేరుగా కోహ్లీ చేతుల్లోకి వెళ్ళింది. అయితే ఈ ఈజీ క్యాచ్ ను కోహ్లీ జారవిడిచారు. చేతుల్లోకి వచ్చిన ఈ క్యాచ్ మిస్ చేయడం ఆర్సీబీకి కొంత మైనస్ అనే చెప్పాలి. కోహ్లీ క్యాచ్ మిస్ చేసినప్పుడు జురెల్ 11 పరుగుల వద్ద బ్యాటింగ్ చేస్తున్నాడు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న రాజస్థాన్ వికెట్ కీపర్ ఆ తర్వాత కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఓవరాల్ గా 23 బంతుల్లోనే 2 ఫోర్లు, 2 సిక్సర్లతో 35 పరుగులు చేశాడు. కోహ్లీ గనుక క్యాచ్ పట్టి ఉంటే రాజస్థాన్ కనీసం 10 పరుగులైనా తక్కువ చేయగలిగేది. క్యాచ్ లు జారవిడవడం సహజం. కానీ కోహ్లీ మిస్ చేసిన ఈ క్యాచ్ బెంగళూరు విజయావకాశాలపై ఎంత వరకు ప్రభావం చూపుతుందో చూడాలి. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ కు దిగిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 173 పరుగుల డీసెంట్ టోటల్ చేయగలిగింది. ఓపెనర్ యశస్వి జైశ్వాల్ (47 బంతుల్లో 75:10 ఫోర్లు, 2 సిక్సర్లు) బాధ్యతగా ఆడి హాఫ్ సెంచరీ చేసి టాప్ స్కోరర్ గా నిలిచాడు. బెంగళూరు బౌలర్లలో భువనేశ్వర్ కుమార్, యష్ దయాల్, హేజల్ వుడ్, కృనాల్ పాండ్య తలో వికెట్ తీసుకున్నారు.

# అదరగొట్టిన ఆర్సీబీ ఓపెనర్లు.. రాజస్థాన్‌పై విజయం..



జయపుర: ఐపీఎల్ 2025లో భాగంగా రాజస్థాన్ రాయల్స్‌పై బెంగళూరు 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఓపెనర్లు సాల్ట్ 65 (33 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్సులు), కోహ్లీ 62ని (45 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సులు) అదరగొట్టడంతో 174 పరుగుల లక్ష్యాన్ని బెంగళూరు 17.3 ఓవర్లలోనే ఛేదించింది.లక్ష్య ఛేదనలో భాగంగా బరిలోకి దిగిన బెంగళూరు మొదటి ఓవర్ నుంచే రాజస్థాన్‌పై ఎదురు దాడికి దిగింది. ఒకవైపు సాల్ట్, మరోవైపు కోహ్లీ ఫోర్లు, సిక్సులు కొడుతూ పరుగుల వరద పారించారు. వీళ్లిద్దరి దూకుడు చూస్తే, మొత్తం టార్గెట్‌ను వీళ్లే పూర్తి చేసేలా కనిపించారు. ఈ క్రమంలో కార్తికేయ వేసిన బంతిని ఎదుర్కొన్న ఫిలిఫ్ సాల్ట్.. యశస్వికి క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన దేవదత్ పడిక్కల్ 40ని (28 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్) కలిసి కోహ్లీ మ్యాచ్ ముగించాడు. రాజస్థాన్ బౌలర్లలో కార్తికేయకు ఒక వికెట్ దక్కింది. ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా ఫిలిప్ సాల్ట్ ఎంపికయ్యాడు.

అంతకు ముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 173 పరుగులు చేసింది. జైస్వాల్ 75 (47 బంతుల్లో, 10 ఫోర్లు, 2 సిక్సులు) అర్ధశతకంతో రాణించాడు. చివర్లో ధ్రువ్ జురెల్ (35ని) అదరగొట్టాడు. కెప్టెన్ సంజు(15) నిరాశపర్చాడు. రియాన్ పరాగ్ 30 పరుగులతో ఫర్వాలేదనిపించాడు. హిట్‌మెయర్ 9, నితీశ్ రాణా 4ని పరుగులు చేశారు. బెంగళూరు బౌలర్లలో యశ్, హెజిల్‌వుడ్, కృనాల్, భువీ ఒక్కో వికెట్ తీశారు.

# నయన్ దూకుడు తగ్గడానికి రీజన్ అతనేనా..?






కోలీవుడ్ లేడీ సూపర్ స్టార్ నయనతార ఈమధ్య కాస్త దూకుడు తగ్గించిందని చెప్పొచ్చు. బాలీవుడ్ లో జవాన్ సినిమా చేసి సూపర్ హిట్ అందుకున్న నయనతార కోలీవుడ్ లో వరుస సినిమాలు చేస్తుంది. ఐతే ఎందుకో అమ్మడు ఇదివరకు అంత దూకుడు చూపించలేక పోతుంది. అంతేకాదు స్టార్ సినిమా ఆఫర్లు కూడా చాలా తగ్గిపోయాయి. ఇదివరకు అక్కడ టాప్ స్టార్స్ ఒకరు కాకపోతే మరొకరు నయనతారతో సినిమాలు చేస్తుంటారు.

ఆమె డేట్స్ అడ్జెస్ట్ కాకపోయినా సరే టైం ఇచ్చి మరీ ఆమెను తీసుకునే వారు. కానీ ఇప్పుడు పరిస్థితి చూస్తే అలా లేదు. నయనతారకు అవకాశాలు రాకపోవడం వెనక రీజన్ ఆమె ధనుష్ తో పడిన గొడవే అన్న టాక్ ఉంది. నయనతార పెళ్లి డాక్యుమెంటరీ పై ధనుష్ కేసు వేయడంపై తిరిగి నయన్ కూడా అదే రేంజ్ లో ఎటాకింగ్ కి దిగింది.ఐతే ఇక్కడ తప్పు ఎవరిది అన్నది పక్కన పెడితే నయన్ ధనుష్ మధ్య ఉన్న దూరం ఆడియన్స్ కు తెలిసింది. ఈ క్రమంలో ధనుష్ వల్ల నయనతారకు అవకాశాలు రాకుండా అవుతున్నాయి. కారణం అతనా కాదా అన్నది పక్కన పెడితే ధనుష్ తో నయన్ గొడవ ఆమె కెరీర్ మీద ఎఫెక్ట్ పడేలా చేసిందని చెప్పొచ్చు. ధనుష్ తో నయనతార కూడా కలిసి నటించింది. వాళ్లిద్దరు కలిసి నటించినప్పుడు ఎలాంటి గొడవలు లేవు.ఎప్పుడైతే ధనుష్ నిర్మాణంలో చేసిన నాన్ రౌడీ ధాన్ సినిమా క్లిప్ ని తన డాక్యుమెంటరీలో వాడిందో అప్పటి నుంచి ఆమెకు ధనుష్ తో దూరం పెరిగింది. ఇద్దరు ఎదురుపడ్డా పలకరించుకోలేనంతగా పరిస్థితులు వచ్చాయి. ఇలా స్టార్ హీరో స్టార్ హీరోయిన్ ఫైట్ పరిశ్రమకు మంచిది కాదని తెలిసినా కూడా వాళ్లు దాన్ని కొనసాగిస్తున్నారు. ఇక ఇదే దారిలో నయనతారకు రావాల్సిన అవకాశాలు కూడా కొన్ని మిస్ అవుతున్నట్టు తెలుస్తున్నాయి. మరి నయనతార ధనుష్ మధ్య ఈ డిస్టన్స్ ని ఎవరు దగ్గర చేస్తారన్నది చూడాలి. ఎవరికి వారు తమ సినిమాలు చేస్తూ ఉన్నా కూడా నయనతార కెరీర్ లో స్పీడ్ తగ్గిందన్నది మాత్రం ప్రత్యక్షంగా కనిపిస్తుంది.




On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com